శ్రీ

లలిత వ్యాకరణము

కర్త:

శ్రీ పాలకుర్తి శేషశర్మగారు, M. O. L.

494.8278
శేష -- లలి
67,016

పాలకుర్తి పబ్లికేషన్స్
సూర్యాపేట

శ్రీ

ప్రతిపద వ్యాకరణము

రచన:

శ్రీ పాలకుర్తి వేమన్నగారు, M. C. L.

పాలకుర్తి పబ్లికేషన్స్

సూర్యాపేట

పంకితం

తొలిపలుకు

శ్రీ పాలకుర్తి శేషశర్మ M O L గారు నాకు చిరపరిచితులు వారు రున్నతి పాఠశాలలలో పని చేయుచు విశేషమైన బోధనానుభవము సంపాదించి యున్నారు శ్రమపడి గడించిన పాండిత్యమును అనుభవమును జతచేసి వారు విద్యార్థుల కుపయోగకరముగా నుండుటకై అవశ్యక విషయములన్నియు చేర్చి సార్థక నామధేయమైన ఈ లలిత వ్యాకరణమును రచించి యున్నారు

విద్యార్థులు వ్యాకరణమన్న భయపడుదురు ఈ రోజులలో ఆ భయము మఱింత యెక్కువైనది కాని ఉపాధ్యాయులు తగినరీతిని బోధించినచో వ్యాకరణాంశములు విద్యార్థుల హృదయములందు హత్తుకొని వారికి నిర్దుష్టముగను నిర్భయముగను వ్రాయగలశక్తి చేకూర్చి పరీక్షలలో నెక్కువ గుణములు సంపాదించుట కవ

శాశ్వతము కలిగించును వ్యాకరణ జ్ఞానము లేకుండ
భాషాజ్ఞానము వలవతివలొనట దుష్కరము

శ్రీ శర్మగారు సంధివజ్ఞులగుటచే నీ గ్రంథమున వనవపరి విషయములను విడిది ఆవశ్యక విషయము లన్నియు చేర్చినారు. సంధులు, అలంకారములు ఛందస్సు కృత్తద్ధిత ప్రత్యయాంతములు, సమాస ములు ప్రకృతి వికృతులు - మున్నగువానిని చక్కగా వివరించినారు అవసరమునుబట్టి నెల్ల తగిన నుదా హరణముల నొసంగినారు. అందుచే నీ వ్యాకరణము విద్యార్థుల కెన్నిదొ విధముల నుపయోగకరముగా నుండునని విశ్వసించుచున్నాను

దివాకర్ల వేంకటావధాని.
ఎం ఏ. (ఆనర్సు) పిహెచ్. డి

మనవి

ఆంధ్ర వాఙ్మయమున వ్యాకరణ శాస్త్రమునకు గల స్థానము పరున్నతము భాషాజ్ఞాన మందవలె ననిన వ్యాకరణ జ్ఞాన మావశ్యకము వ్యాకరణాంశము లను విద్యార్థులకు సులభముగా బోధపడవలయునని వచన రూపమునసే విషయములన్నియు సరళమైన భాషలో చూపించితిని వ్యాకరణ పారిభాషికములు తెలిసినచో వ్యాకరణము అర్థము చేసికొనుట సులభము అందువలన పారిభాషికమును ముందు చేర్చి తదుపరి యంగములను క్రమ పద్ధతిగా వ్రాయుట జరిగినది

విద్యార్థుల కుపయోగకరమగు నన్ని విషయ ములు నొకే పుస్తకమున నుండవలయునను యభి లాషచే ఛందస్సు అలంకారములు ప్రకృతి వికృతులు దోషములను గుర్తించుట మొదలగునవి యిందు పొందుపరచితిని విద్యార్థులకు అవశ్యకమగు వ్యాకరణ

విషయములు ఈ పుస్తకముద్వారా చక్కగా నేర్చు కొన గలుగుదురని యాశించుచున్నాను

నే నీ పాత్రమును ఆచార్య శ్రీ దివాకర్ల వేంకటావధానిగారికి చూపించినంతనే వా రాప్యాయతతో పరిచూచి నాకు పియగు పలుకు నిచ్చినారు వారికి నా హృదయపూర్వక నమస్సులు

విద్యార్థులకు చక్కగా నుపయోగ పడవలయు ననుయభిలాషచే నన్ను ప్రాయుటకు ప్రోత్సహించిన మిత్రులు శ్రీ బి ధర్మారెడ్డి (రాష్ట్ర అధ్యక్షులు పంచాయతీరాజ్ ఉపాధ్యాయ సంఘము) గారికిని ఆర్థికముగా చేయూతనిచ్చి పుస్తకము నచ్చువేయించుటకు కారకులయిన మా ప్రధానోపాధ్యాయులు శ్రీ కె. మధుసూదన్‌రావుగారికిని తోడి ఉపాధ్యాయులకును తదితర మిత్రులకును నా కృతజ్ఞతలు తోచినంతనే నాకు సహకరించి ప్రింటింగు చేయించియిచ్చిన శ్రీ ఉప్పలూరి శ్రీరామమూర్తిగారికి నా కృతజ్ఞతలు.

— రచయిత

విషయసూచిక

			పేజి
1	భాష	—	1
2.	వ్యాకరణము	—	1
3	వ్యాకరణము - వర్ణసమామ్నాయము	—	2
4	వర్ణోత్పత్తి స్థానములు	—	5
5	కళా దృత ప్రకృతికములు	—	7
6	భాషాంగములు	—	7
7	వ్యాకరణ పారిభాషికములు	—	10
8	కారకములు (విభక్తి ప్రత్యయములు)	—	21
9	సమాస ప్రకరణము	—	24
10	సంస్కృత సంధులు	—	29
11	తెలుగు సంధులు	—	34
12	తద్ధితములు	—	53
13	కృత్తులు లేక కృదంతములు	—	57

			పుట
14	అలంకారములు	—	60
15	ఛందస్సు	—	63
16	వృత్తములు	—	75
17	జాతులు	—	79
18	ఉప జాతులు	—	83
19	దోష ప్రకరణము	—	87
20	ప్రకృతి వికృతులు	—	100

శ్రీ

లలిత వ్యాకరణము

భాష

భాష" యను పదము (వ్యక్తాయాం వాచి) వ్యక్తమైన వాక్కు- అను అర్థములగల భాష్ ధాతువునుండి పుట్టినది దీనినిబట్టి ధ్వనిరూపమైన వాక్కు- అర్థవంతముగా నున్నయెడల భాష యనబడునని తెలియుచున్నది మానవుడు తన మనోభావములను ఇతరులకు తెలియజేయుటకై యుపయోగించు సాధనమే భాష.

వ్యాకరణము

వ్యాకరించుట యనగా విభజించుట- వివరించుట అను అర్థము నిచ్చు (వి ఆ ఉపసర్గలతో గూడిన) కృఞ్ ధాతువునుండి పుట్టినది సాధువులైన శబ్దములను అసాధువులైన శబ్దములనుండి వేరుచేసి తెలుపునది వ్యాకరణము

అర్థవంతమైన వాక్కులసమూహమే భాష కావున అట్టి భాషను లోపములు లేకుండ నుపయోగించుటకై వ్యాకరణశాస్త్రము ఉపకరించుచున్నది

మనది తెలుగుభాష త్రిలింగదేశము (దాక్షారామ భీమేశ్వర శ్రీశైలముల మధ్యనున్న దేశము) అందు వ్యవహరింపబడు భాష కావున దీనికి తెలుగు భాష యని పిలువబడ్డినది తెలుగు భాషకే తెనుగు ఆంధ్రము అను నామాంతరములు కూడా కలవు

వ్యాకరణము

వర్ణసమామ్నాయము

ఆంధ్రభాషలో వర్ణములు-56

అ ఆ ఇ ఈ ఉ ఊ ఋ ౠ ఌ ౡ ఎ ఏ ఐ ఒ ఓ ఔ క ఖ గ ఘ ఙ చ ఛ జ ఝ ఞ ట ఠ డ ఢ ణ త థ ద ధ న ప ఫ బ భ మ య ర ల వ శ ష స హ ళ ఱ అం అఁ అః

ఇందు అచ్చులు పదునారు (అ నుండి 'ఔ' వరకు గలవి) హల్లులు ముప్పదియేడు ('క' నుండి ఱ వరకుగలవి) ఉభయాక్షరములు మూడు (ం ఁ ః (విసర్గము)

అచ్చులకు - స్వరములు ప్రాణము అను నామాంతరములు గలవు హల్లులకు - వ్యంజనములు ప్రాణులు అను పేర్లున్నవి

1 హ్రస్వములు - అచ్చులు పదునాఱింటిలో పొట్టిగా నుచ్చరింపబడు ఏడు వర్ణములను (అ ఇ ఉ, ఋ ఌ

ఎ ఒ) హ్రస్వము లంటారు. ఇవి ఏకమాత్రాకాలమున నుచ్చరింపబడును.

2. దీర్ఘములు - పదునాఱు అచ్చులలో దీర్ఘముగా నుచ్చరింపబడు వర్ణములను మఱియు రెండు మాత్రల కాలమున నుచ్చరింపబడు వర్ణములను దీర్ఘములందురు.

ఉదా - ఆ ఈ, ఊ - మొదలైనవి

3. వర్ణములు - అచ్చులలోని ఎ ఏ ఒ ఓ లను వర్ణము లని యందురు.

4 వర్ణితములు - అచ్చులలోని ఐ ఔ, లను వర్ణితములందురు.

5. వ్యంజనములు :- క' నుండి 'మ' వరకు గల వర్ణములను వ్యంజనము లందురు. వీనిని ఐదు వర్గములుగా విభజించి ఆయా క, చ ట త ప వర్గములు.

6. పరుషములు - వర్గ ప్రథమాక్షరములను 'పరుషములు' అందురు వీని యుచ్చారణమున్నట్టి వీనికి పేరు కల్గినది.

ఉదా - క చ ట త, ప

7. సరళములు - వర్గ తృతీయాక్షరములను సరళములు అనుట వీని యుచ్చారణ సరళముగా నుండుటచే వీనికి పేరు కల్గినది.

ఉదా - గ జ, డ, ద, బ.

8 అనునాసికములు – నాసిక సహాయమున పలుకవలసి వచ్చుటచే వీనికిపేరువచ్చినది వర్గ పంచమాక్షరములను అనునాసికము ' లందురు.

ఉదా – ఙ, ఞ ణ న మ.

9 వర్గయుక్తాలు – వర్గద్వితీయ చతుర్థాక్షరములను వర్గయుక్తా లందురు.

ఉదా – ఖ ఘు ఛ, ఝు ఠ ఢ ద ధ, ఫ భ

0 స్థిరములు – ముప్పది యేను హల్లులు పరుష, పరుషములుగా గాక మిగిలిన ఇరువది అయిను హల్లులు స్థిరములు.

ఉదా – ఖ ఘు ఙ ప హ ళ – మొదలగునవి.

1. అంతిస్థములు – య ర ల వ.

2 ఊష్మములు – శ ష స హ ఇవి ఊదిపలుకబడునవి

3 ఉభయాక్షరములు – పూర్ణానుస్వారము అర్ధానుస్వారము విసర్గము – ఈ మూడింటిని ఉభయాక్షరము లందురు

ఉదా – ం, ఁ, ః

14. అనుస్వారము – సిద్ధమనియు సాధ్యమనియు అనుస్వారంబు ద్వివిధంబు

[1] సిద్ధబిందువు - పదమునందు పుట్టుకతోడనే యుండు బిందువు సిద్ధబిందు వనబడును

ఉదా - అందము ఆనందము మొదలగునవి

[2] సాధ్యబిందువు - వ్యాకరణ కార్యముచే కలుగువి సాధ్యబిందువు లనబడును.

ఉదా - పూచెంగలువలు మీఁగడ

5 త్రికములు - అ ఈ ఏ'-లు త్రికములు

వర్ణోత్పత్తి స్థానములు

1 కంఠ్యములు - కంఠమునుండి పుట్టినవి

అ, ఆ క ఖ గ, ఘ ఙ, హ ః

3 తాలవ్యములు - దవుడలనుండి పుట్టినవి

ఇ, ఈ చ ఛ జ ఝ ఞ య శ

1 మూర్ధన్యములు - మూర్ధమునుండి పుట్టినవి

ఋ, ౠ ట ఠ డ ఢ ణ ర ఱ ష

4 దన్త్యములు - దంతముల నుండి పుట్టినవి

శ్ శా శ ఛ ద ధ వ, ల స వే జ

5 ఓష్ఠ్యములు - పెదవుల నుండి పుట్టినవి.

ఉ ఊ ప ఫ బ భ మ.

6 అనునాసికములు - ముక్కు సాయముతో పలుకబడునవి

ఙ ఞ ణ న మ, ఁ ం.

7 కంఠ తాల్వ్యములు - కంఠము దవుడలు అనువాని సాయముతో పలుకబడునవి

ఎ ఏ ఐ

8 కంఠోష్ఠ్యములు - కంఠము పెదవులు అనువాని సాయముతో పలుకబడునవి.

ఒ ఓ ఔ.

9 దన్తోష్ఠ్యము - దంతములు పెదవులు అనువాని సాయముతో పలుకబడునది

వ

10 దన్త్యచ్ఛలు - అ ఆ ఉ ఊ ఒ, ఓ ఔ లతో కూడిన చ్ఛ ఛలు దన్త్యచ్ఛలు.

చ్ఛా ఛతే

11 తాలవ్యచ ఛలు - ఇ ఈ ఎ ఏ లతో కూడిన చ ఛలు తాలవ్యచ ఛలు.

ఉదా - చిలుక చేప చీమ ఛింక మొదలగునవి

కళా ద్రుతప్రకృతికములు

• ద్రుతము - నకారంబు ద్రుగంబు ద్రుత మనగా అవ
సరములేనియెడ కనబడకుండునది.

ఉదా - రాముచేత రావణుడు చంపఁబడెను.

1 ద్రుత ప్రకృతికములు - ద్రుతము చివరగల పదములను
ద్రుత ప్రకృతికములందురు.

ఉదా - వన్నున్ కనెన్ చేన్ వలనన్-మొద
లగునవి

2 కళలు ద్రుతాంతములు గాని పదములను కళలందురు

ఉదా ధనము, నాయొక్క, జ్ఞానమునుబట్టి తినిరి
బళీ మొద

3 విభక్తులలోని కళలు - దు ము వు లు -[ఓ ఓసి]
కూర్చి గుఱించి కై పట్టి యొక్క మొదలగునవి
మిగిలిన విభక్తి ప్రత్యయములు అన్నియు ద్రుత
ప్రకృతికములు

భాషా భాగములు

తెలుగు భాషయందు పదజాలములో ఐదు ముఖ్యమైన
భాషాభాగములు కలవు

1 నామ వాచకము - నామములను తెలుపు పదములను

నామవాచకములందును. వీనికే విశేష్యములనియు పేరు కలదు

ఉదా - రాముడు భాగ్యనగరము గంగానది హిమాలయపర్వతము సీసాము మొదలగునవి

3. సర్వనామము - నామవాచకములకు బదులుగా వాడబడునది సర్వనామము. అన్నిపేర్లకు బదులుగా వచ్చునది కావున సర్వనామము' అనుపేరు వచ్చినది.

ఉదా - వాడు ఆమె అది మొదలగునవి.

4 విశేషణము - నామవాచకముల గుణములను తెలిపే పదములను విశేషణములందురు

ఉదా - మెల్లని హంస అందమైన బాలుడు.

[ఎ] క్రియావిశేషణము - క్రియల గుణములను తెలిపేది క్రియావిశేషణము.

ఉదా - సూర్యుడు తీక్ష్ణముగా ప్రకాశించుచున్నాడు గాలి మెల్లగా వీచుచున్నది.

[బి] క్రియాజన్య విశేషణము - క్రియనుండి పుట్టిన విశేషణమును క్రియాజన్య విశేషణమందురు. ఇవి భూత భవిష్య ద్వర్తమాన కాలములను, క్రియాజన్యములను వ్యతిరేక సిద్ధార్థకార్థకములను తెలుపును

ఉదా - చదివిన బాలుడు చదువగల బాలుడు చదువుచున్న బాలుడు వెడలని బాలుడు వెడలెడి

4. క్రియ :- దేని చేయుటయే గాని క్రియ. ఏ ఏ పదాలు వరుసగా నామాంతరము కలిగి

ఉదా :- తిను, వండు, చదువు మొదలుగునవి.

ఇది రెండు విధములు ; 1) సకర్మకము,
2) అకర్మక క్రియ

[ఎ] సకర్మకక్రియ :- కర్మను అపేక్షించు క్రియను సకర్మకము అందురు.

ఉదా :- రాముడు పుస్తకమును కొనెను. ఇచట కొనుట అను క్రియకు 'పుస్తకము' అను కర్మపదము అపేక్షించుచున్నది.

[బి] అకర్మక్రియ :- కర్మను అపేక్షించని క్రియను అకర్మకక్రియ అందురు.

ఉదా :- రాముడు పరుగెత్తెను.

ఇచట 'పరుగెత్తెను' అను క్రియ కర్మ పదమును అపేక్షించలేదు.

5. అవ్యయము :- లింగము, వచనము, విభక్తి వీటియు లేని పదములను 'అవ్యయము' అందురు.

ఇది రెండు విధములు :- (1) లాక్షణికములు.
(2) ప్రాతిపదికోక్తములు

[3]

[i] లాక్షణికములు - వ్యాకరణ నియమములచే నేర్ప
డెడు అసమాపక్రియా రూపకములు లాక్షణికములు
ఉదా - తిని తినక-మొదలగునవి

[ii] పరిపదోక్తము లు - శబ్దమున పుట్టక తోడనే
వీర్పడు అవ్యయము లు పరిపదోక్తములు
ఉదా - మిక్కిలి ఊరక కటకటా-మొదలగునవి

వ్యాకరణ పారిభాషికములు

1 తత్సమము - సంస్కృత ప్రాకృత తుల్యంబగు భాష
తత్సమంబు దీనినే ప్రకృతి యందురు

	సంస్కృతము	తత్సమము
ఉదా	గోవింద	గోవిందుడు
	గౌరీ	గౌరి
	సీతా	సీత

2 తద్భవము - సంస్కృత ప్రాకృత భవంబగు భాషను
తద్భవంబందురు దీనినే వికృతి యందురు ఇ ఎ వర్ణ
లోప వర్ణాగమ వర్ణాదేశ వర్ణ వ్యత్యయములచే
నేర్పడుచుండును

ఉదా శామరసమ్ - శామర
రధ - అరదము
అంగణమ్ - అంకణము
శుచిః - చిచ్చు

3 దేశ్యము - త్రిలింగ దేశ వ్యవహార సిద్ధంబగు భాష దేశ్యము

ఉదా - ఇల్లు ముల్లు కోట చేట చూడ మేడ మొ

4 అన్యదేశ్యములు - ఇతర దేశము నుండి వచ్చి వాడు కలోనున్న పదములు

ఉదా - రసీదు కైలు రోడ్డు మొదలగునవి

5 గ్రామ్యము - లక్షణ విరుద్ధమైన భాష గ్రామ్యము లక్షణమనగా వ్యాకరణ శాస్త్రముని అర్థము

ఉదా - వస్తాడు తెస్తాడు మొదలగునవి

ఇవి ఆర్య వ్యవహారమందు లేకుండుటచే నింద్య గ్రామ్యములు

పూర్వకవులు తమ గ్రంథము నందు ప్రయోగించిన శబ్దములు అని ద్య్రగామ్యములు

ఉదా - కఱ్ఱందుకు పాణి గొడ్డము జీవగట్టి దిన వెచ్చము మొదలగునవి

6 మహాద్వాచకము - ముఖ్య వాచకమైన నామ సర్వనామమును వాని విశేషణములను మహాద్వాచకము లందురు

ఉదా - రాముడు అతడు గుణవంతుడు మొదలగునవి

7 మహతీ వాచకము - స్త్రీ వాచకములైన నామ సర్వ నామ విశేషణములను మహతీవాచకము లందురు

ఉదా - సీత ఆమె గుణవతి మొ

8 అమహద్వాచకము - కశుకష్ట్రాది శబ్దములను జడ వాచకశబ్దములను వాని విశేషణములను అమహద్వా చకము లందురు

ఉదా - గోవు చిలుక గృహము కెల్లనిది మొ।

9 స్త్రీసమము - పుంభావ విభక్తి ఏకవచన ప్రత్యయ ములు చేరని స్త్రీ లింగములు కాని శబ్దములను స్త్రీ సమములందురు

ఉదా - అన్న కలక బడి పెట్టు మొదలగునవి

10 సంధి - పూర్వ పర స్వరంబులకు పరస్వరంబే కాదేశం బగుట సంధి యనబడును అనగానచ్చుతో ముగియు పదమున కచ్చుతో మొదలిడు పదము పరమగు నపుడు ఆ రెండచ్చులకును బదులు రెండవ అచ్చే వచ్చుటకు సంధియని పేర

ఉదా - రాముడ + అతడ = రాముడ్డతడు

సోముడ + ఇతడ = సోముడితడు

నిత్యము - సూత్రములలో చెప్పబడిన వ్యాకరణ కార్యము తప్పనిసరిగా వచ్చుటను నిత్య మందురు

సూత్రము – ఉత్తున కచ్చుకరంబగునపుడు సంధి నిత్యము

ఉదా - రాముడు + అతడు = రాముడతడు

12 నిషేధము - సూత్రమునందు చెప్పబడిన వ్యాకరణ కార్యము జరుగకుండుటను నిషేధమందురు

ఉదా :- మా + అమ్మ = మా యమ్మ మామ్మ (నిషేధము)
కొత్త + కుండ = క్రొత్తకుండ కొత్తకుండ (నిషేధము)

13 వైకల్పికము - సూత్రములలో చెప్పబడిన వ్యాకరణ కార్యము వచ్చుటయు రాకుండుటయు జరిగినచో వైకల్పిక మందురు

ఉదా - మేన + అత్త = మేనత్త మేనయత్త
హరికిన్ + ఇచ్చెను = హరికి నిచ్చెను హరికిచ్చెను.

14 విభాష - నిషేధ వైకల్పికములకు విభాష యనిపేరు

సూత్రము – ద్విత్వమునకు సరళ స్థిరములు కరంబగు సపుడు లోప సంశ్లేషలు విభాషగు

ఉదా - వచ్చెను + గోవులు = వచ్చెగోవులు
వచ్చెను + గోవులు = వచ్చెన్గోవులు
వచ్చెను + గోవులు = వచ్చెను గోవులు
మెఱసెన + ఖడ్గము = మెఱసె ఖడ్గము
= మెఱసెనఖడ్గము
= మెఱసెను ఖడ్గము

15 బహుళము - సూత్రమునందు చెప్పబడిన వ్యాకరణ కార్యము కొన్నియెడల నిత్యముగను కొన్నియెడల నిషేధముగను కొన్నియెడల విల్పముగను కొన్ని యెడల వ్యతీతిగ వచ్చుటను బహుళమ దరు

సూత్రము -సమాసంబునం కాని తాదుల దొలియచ్చు మీది వర్ణంబులకెల్ల లోపంబు బహుళంబుగనగు

ఉదా - మీదు+కడ=మీఁగడ (లోపము నిత్యము)

క్రొత్త+కుండ=క్రొత్తకుండ (లోపము నిషేధము)

లేత+దూడ=లేతదూడ లేఁదూడ (లోపము నైకల్పికము)

క్రిందు+తొడ=క్రిందొడ

సూత్రమున విధింపబడని దీర్ఘము తొలియచ్చునకు వచ్చినది

16 ఆగమము - ఆగమంబనగా వర్ణాధిక్యము ఉన్నవర్ణము లుండి క్రొత్తవర్ణము మిత్రసమలై నధికముగా వచ్చి ప్రకృతిన చేరుట

ఉదా - రాజు+ఆజ్ఞ=రాజాజ్ఞ రాజానాజ్ఞ

ఇచట 'న' అధికముగా వచ్చి చేరినది

17 ఆదేశము - నధికార్థము జరుగువపుడున్న వర్ణ మును తొగిచి శత్రువులై దాని స్థానమున క్రొత్త వర్ణము వచ్చిచేరుట

ఉదా - కూర + కాయలు = కూరగాయలు

ఇచట 'ం' కు బదులు 'గ' వచ్చినది

కి. ఆగమాదిలము ద్విరుక్తమొక్క పరరూపమే ఆమ్రే డితము ఒకేపదము రెండుమారులు ఉచ్చరింపబడి నపుడు రెండవమారు ఉచ్చరింపబడిన పదమును ఆమే డితమందురు

ఉదా - ఆహా + ఆహా - ఆహాహా

కౌర + కౌర = కౌకౌర

9 కౌపవిభక్తికము ఎ - కొన్నిఅచ్చులైనుగు నామవాచక ములకు ద్వితీయాది యేకవచనంబులు పరంబగునపుడు అగమాదేశ రూపమున వచ్చు ఇ టి తి ంటి వర్ణ ముల నౌపవిభక్తి ము లందరు ఇవి విభక్తు లనుసరి ంపముగ చేరుచుండుటచే నీపేరు వచ్చినది

ఉదా - ఊరు + ని - ఊరిని

క్రొడు + ని = క్రొట్టిని

నూయి + ని = నూతిని

కన్ను + ని = కంటిని

20 సంశ్లేషము - ఒక హల్లుతో మరియొక హల్లుకలియుట సంశ్లేష

ఉదా - వచ్చెన్ + గోవులు=వచ్చెన్గోవులు
ఇందు 'న్గో' సంశ్లేష

21 ఉపధ - పదమునందలి చివరివర్ణమునకు పూర్వమందున్న వర్ణమును ఉపధ యందురు

ఉదా - 'రామ' అను పదమునందు చివరివర్ణము 'అ' కారము దీనికి ముందున్న 'మ' కారము ఉపధ యనబడును

22 శబ్దకల్పవము - ధాతుప్రత్యయాదిగాని నామవాచకములకు గాని ధాతువు లనుప్రయుక్తములై విలక్షణార్థములిచ్చు వానిని శబ్దకల్పవము లందురు

ఉదా - మేలు + కొను=మేలుకొను

23 సముచ్చయములు - పదము నొకదానితో నింకొకటి కలుపుచు నొకే క్రియతో ఔన్నత్యము పొందు ప్రత్యయములను సముచ్చయము లందురు

ఉదా - యు ఉను మొదలగునవి

కృష్ణుడును రుక్మిణీదేవియు ఉద్యానవనమున కేగిరి

అకారాంత ఇకారాంత పదములపై 'యు' వచ్చున

ఉకారాంతములపై 'ఉను' వచ్చును

ఉదా - అదియును

24 పరస్మైపదము - క్రియాఫలం మితరులకు చెందినచో వట్టిక్రియను పరస్మైపద క్రియలందురు
ఉదా - రాముడు ధన్యమును పండెను

25 ఆత్మనేపదము - క్రియాపదము కర్తకన్వయించినచో ఆత్మనేపదిక్రియ యగును దీనియందు 'కొను ధాతు వనుప్రయుక్తమగుచుండును
ఉదా - రాముడధ్యయనమును వహించుకొనుచున్నాడు

26 సమాపక క్రియ - క్రియలు సమాపకములనియు అసమాపకములనియు రెండు విధములు సంపూర్ణమైన అర్థమునిచ్చు వాక్యములలోనున్న క్రియలు సమాపక క్రియలు
గోపాలుడు ఇంటికి వెళ్ళెను

27 అసమాపక క్రియ - వాక్యార్థము ససంపూర్తిగ సూచించు క్రియాపదములు అసమాపక క్రియలు
ఉదా - చేసి తిని వెళ్ళి మొ
ఇవి ఆరు విధములు

) క్త్వార్థకము - ఇది భూతకాలిక అసమాపక క్రియ. దీనియందు ధాతువునకు 'ఇ పరిత్యయము చేరుచుండుడును.
ఉదా - తిను+ఇ=తిని
వండు+ఇ=వండి మొ।

2) వ్యతిరేక క్రియార్థకము ఇది క్రియార్థకమునకు వ్యతిరేక అర్థము నిచ్చును దీనియందు ధాతువునకు చివర 'అక' ప్రత్యయము చేరుచుండును

ఉదా – తిను + అక = తినక

వండు + అక = వండక మొ

3) క్షేత్రార్థకము – దీనిని వర్తమానకాలిక అసమాపక క్రియయందురు దీనియందు ధాతువునకు 'చున్' ప్రత్యయము చేరుచుండును

ఉదా – తిను + చున్ = తినుచున్

వండు + చున్ = వండుచున్ మొ

4) తుమున్నర్థకము – దీనియందు ధాతువునకు చివర 'అన్' ప్రత్యయము చేరును

ఉదా :- తిను + అన్ = తినన్

వండు + అన్ = వండన్

5) చేదర్థకము – దీనియందు ధాతువునకు చివర 'ఇనన్' ప్రత్యయము చేరును

ఉదా – తిను + ఇనన్ = తినినన్

వండు + ఇనన్ = వండినన్ మొ

6) అనంతర్యార్థకము – దీనియందు ధాతువునకు చివర 'డున్' ప్రత్యయము చేరుచుండును

ఉదా – తిను + డున్ = తినుడున్

వండు + డున్ = వండుడున్ మొ

28 తద్ధార్మార్థక క్రియ - ఇది భూత భవిష్యద్వర్తమాన కాలములు మూడింటిని తెలుపును క్రియాధర్మాదుల తెలుపు క్రియను తద్ధార్మార్థక క్రియలందురు తలి చుగా నివి భవిష్యదర్థమునందు వాడబడును

ఉదా - భానుడుదయించును

గుట్టము సకిలించును

29 కార్థము - కార్యకరమగా భావమని యర్థము దాని యొక్క- వాడియొక్క- భావమని యర్థము నిచ్చును

ఉదా - దట్టము-గట్టత్వము

పేద-పేదతనము మొ

30 అవశ్యార్థకము -అవశ్యమనగా సంకానమని యర్థము అవశ్యార్థమును సూచించు తద్ధితాంతములను అవ శ్యార్థకము లందురు

ఉదా - దశరథుని కుమారుడు-దాశరథి

ద్రుపదుని కూతురు-దౌపది

31 గోత్రార్థకము - కులమును లేక వంశమునుఅనియర్థము గోత్రార్థమందవచ్చు తద్ధిత కృత్యయాంతములు గోత్రార్థకములగును

ఉదా - యదువంశస్థుడు-యాదవులు

ఇళ్లే పాండవులు కౌరవులు మొ

32 కాతిపదికము - కాతిపదికమనగా నామమనియర్థము

క్రియ పర్యాయము కానిశబ్దమున ప్రాతిపదిక రూప మందురు

ఉదా - రామ కృష్ణ మొ

3. ప్రేరణార్థకము - ధాతువునకు ప్రేరణ కలిగించునది ప్రేరణార్థకమందురు ఇందు 'ఇంచు ప్రత్యయము పర్యుక్తమగును

ఉదా - చదువు + ఇంచు = చదివించు

బోధ + ఇంచు = బోధించు మొ

4. వచనము - ఏకత్వసంఖ్యను దెలుపున దేకవచనము బహుత్వ సంఖ్యను దెలుపునది బహువచనము

ఏకవచనములు	బహువచనములు
ఉదా - బాలుడు	బాలురు
బాలిక	బాలికలు మొ

ఎ) నిత్యైకవచనములు - దెలుగు శబ్దమాలో నన్య లోహ వాచకములు మొ॥ నిత్యైక వచనములు వానికి బహువచనము లుండవు

ఉదా - బియ్యము వరి ధనము మొ

బి) నిత్య బహువచనములు - ధాన్యవాచక శబ్దములు మున్నగునవి వీని కేకవచనము లుండవు

ఉదా - అక్క-చ్చ సాంబలు పెస లు మొ॥

కారకములు

(విభక్తి ప్రత్యయములు)

విభక్తులు	ప్రత్యయములు
ప్రథమావిభక్తి	డు ము వు లు
ద్వితీయా విభక్తి	నిన్ నున్ లన్ కూర్చి గుఱించి
తృతీయావిభక్తి	చేలన్ చేన్ తోడన్ తోన్
చతుర్థీ విభక్తి	కొఱకున్ కై
పంచమీ విభక్తి	వలనన్ కంటెన్ పట్టి నుండి
షష్ఠీ విభక్తి	కిన్ కున్ యొక్క లోన్ లోపలన్.
సప్తమీ విభక్తి	అందునన్ ఇందునన్
సంబోధన ప్రథమావిభక్తి	ఓ ఓయి ఓరి ఓసి

వాక్యమున క్రియతో నన్వయము పొందునది లేక క్రియతో నన్వయము కలిగించునది కారకమనబడును ఇది ఆరు విధములు

1) కర్తృకారకము - సీత వండెను
2) కర్మకారకము - సీత వంటను ఎండెను
3) కరణకారకము - ధర్మముచే సుఖము కలుగును
4) సంప్రదానకారకము - రాజు యుద్ధమునకై వెడలెను
5) అపాదాన కారకము - దొంగవ నభయపడెను
6) అధికరణ కారకము - ఘటమందు జలమున్నది

67 016

తెలుగు విభక్తి ప్రత్యయముల ప్రయోజనములు

1 ప్రాతిపదిక - సంబోధన ఉక్తార్థంబుల ప్రకృతియగు

ఉదా - రాముడు ఓ రామ

రాముడు రావణుని చంపెను.

2 కర్మంబున ద్వితీయయగు

ధాత్వర్థ ఫలాశ్రయంబు కర్మయనబడును

ఉదా - బాలుడు పుస్తకమును చదివెను

3 'చేత' వర్ణకంబు హేతు కారణంబులకు గ్రహ్యాది

యోగదంబగు వంచమికి ఐచ్ఛికముగా నగు

ఉదా - విద్యచే యశము గలుగును

4 కరణ నమార్థ తుల్యార్థ యోగంబులం దృతీయకు తోడ

వర్ణకంబగు

ఉదా - రాజు సేనంతోడ వచ్చెను

5 వచ్యార్థాముఖ్య కర్మంబునకు 'తోడ ను' వర్ణములు

పాయికముగా నగు

ఉదా - మైత్రుండు చైత్రునితోడ నిట్లనియె

మైత్రుండు చైత్రున కిట్లనియె

6 ఉపయోగంబున దాభ్యాతకుం దోడ వర్ణకంబగు

ఉపయోగమున నియమ పూర్వక విద్యాభ్యాసము

ఉదా - కృష్ణుడు కుచేలుని తోడ జదివెను.

7 సంప్రదానం ... చతుర్థి యగు

త్యాగోద్దేశంబు సంప్రదాన మనబడును
ఉదా - జనకుడు రాముని కొఱకు సీకనిచ్చెను
(రామునికి)
తెలుగున చతుర్థికి మారుగా షష్ఠియే వాడబడుచున్నది
ఉదా జనకుడు రామునకుం గన్య నిచ్చెను

8 అపాయ భయ జుగుప్సా పరాజయ పరిమాద
గ్రహణ భవన త్రాణ విరామంబర్థి వారణంబు
లెద్దాన నగు దానికి 'వలన వర్ణకంబగు
ఉదా - మునువు వలన ప్రజలు పుట్టి

9 'ఉండి వచంబొకచో 'వలన వర్ణకంబున నిప్రయుక్తం
బగు
ఉదా - సింహగిరి వలన నుండి గంగ పొడమె

0 'ఉండి' శబ్దంబు పరంబగునపుడు 'వలనకు ద్వితీయా
సప్తములు పర్యాయికముగా నగు
ఉదా - వనమునుండి వచ్చి లే వనమునందుండి వచ్చి

1 'కంటె'వర్ణకంబవ్యర్థాది యోగజంబగు పంచమి కగు
ఉదా - లేనిదాతకంటె ఉన్న లోభి మేలు

12. 'కంటె' వర్ణకంబు నిర్ధారణ పంచమి కగు
ఉదా - మానవులనికంటె మరణము మేలు

3 'పట్టి' వర్ణకంబు హేతువులగు గుణ క్రియల కగు
ఉదా - జ్ఞానమునం బట్టి ముక్తు డగును

4 శేషషష్ఠికి 'యొక్క' యగును
ఉదా - గోవిందునియొక్క గృహము

10 నిర్ధారణ షష్ఠికి 'లోవల' వర్ణకంబగు
ఉదా - గోవులలోఁ బవిత్రీర

16 అధికరణంబున నత్తమి యగు
ఉదా - మోక్షమునం దిచ్ఛ గలదు

7 ఉకారాంత జడంబునకు సవర్ణకంబగు
ఉదా - వనమున జంతువులు గలవు

సమాస వ్యాకరణము

సమాసము - భిన్నార్థములు గల రెండు పదములు వీక
పద మగుట సమాస మనబడును శేక సమర్థంబులగు
పదము శేషపదంబగుట సమాసంబు సమాసంబున
లోపించిన విభక్తి ప్రత్యయాదులను చేర్చి చెప్పుటను
విగ్రహవాక్యమందురు

ఉదా రాజుయొక్క ఆజ్ఞ=రాజు నాజ్ఞ
రాజు+ఆజ్ఞ=రాజాజ్ఞ

కారకులును పాండవులును-కారక పాండవులు

ఇది సమాసమందలి పదముల భావనబట్టి సాంస్కృ
తికము ఆచ్ఛికము మిశ్రమము అని మూడు విధములు

మరియు సాంస్కృతికముగ సిద్ధము సాధ్యమని చెప్పు రచ
నలు రాజాజ్ఞ సిద్ధ సమాసము రాజసాజ్ఞ సాధ్య సమా
సము రాజాజ్ఞ సాంస్కృతికము

ఆచ్ఛికము - చేతుల గట్టు

మిశ్రమము - కలవెచ్చము

తత్పురుషము - ఉత్తర పదార్థ ప్రధానము తత్పురు
షము సమాసము లలో ఉత్తర పదము యొక్క
అర్థము ముఖ్యమై యుండును దీనికే వ్యధికరణమందురు
వ్యధికరణమనగా వేరు వేరు ఆధారము లు గలదని
యర్థము

ఉదా - ఆవు పాలు = ఆవు యొక్క పాలు
(షష్ఠీతత్పురుషసమాసము)

- తత్పురుష భేదములు -

సమాసము విగ్రహవాక్యము సమాసనామము

1 కలకాల్వ-కలను కాల్చినవాడు- ద్వితీయాతత్పురుషము
2 గుణహీనుడు-గుణములచేతహీనుడు-తృతీయాతత్పురుషము
3 భూతబలి - భూతములకొఱకుబలి - చతుర్థీతత్పురుషము
4 దొంగభయము-దొంగలవలనభయము -పం తత్పురుషము
5 రాజాజ్ఞ - రాజుయొక్కఆజ్ఞ - షష్ఠీతత్పురుషము
6 మాటనేర్పరి-మాటయందునేర్పరి- సప్తమీతత్పురుషము

- వీకి దేశ్ సమానము లేక ప్రథమా తత్పురుషము - పూర్వపదము యొక్క- అర్థము ఉత్తర పదము యొక్క- భాగమైయుండును

ఉదా - అర్ధరాత్రము విగ్రహము - రాత్రియొక్క- అర్థము) ఇట్లే మధ్యాహ్నము మొ!

3 నఞ్ తత్పురుష సమానము - దీనియందు వ్యతిరే కార్థము నిచ్చు న అనుపర్ణము చేరుచుండును

ఉదా - న+జ్ఞానము= అజ్ఞానము (జ్ఞానము కానిది)
న+ఉచితము=అనుచితము (ఉచితము కానిది)
అచ్చులతో ఆరంభించు పదములకు
'అన్' అనియు చేరును

న+నాథ=అనాథ(నాథుడు లేనిది)-నఞ్ బహువ్రీహి అభవుడు మొ

4 కర్మధారయము - విశేషణంబులకు విశేష్యంబులతోడ సమానంబు కర్మధారయమనబడును దీనికే సమానాధి కరణమని పేరు

ఉదా - నల్లకలువ—నల్లనయిన కలువ

సమానాధికరణము - విశేషణ విశేష్య ధర్మంబులకు సమానమైన అధికరణమగునది కావున సమానాధి కరణమని పేరు.

ఉదా - నల్లకలువ

అందలి భేదములు -

1) ఇందు విశేషణము పూర్వపదముగ నున్నచో విశేషణ పూర్వపద కర్మధారయమగును
ఉదా - దివ్యప్రభావము-దివ్యమగు ప్రభావము
నిష్ఠాగరిష్ఠుడు-నిష్ఠయైనవాడగు

2) దీనియందు విశేషణము ఉత్తరపదముగా నున్నచో విశేషణోత్తరపద కర్మధారయమగును
ఉదా - కపోతవృద్ధము

3) దీనిలో పూర్వోత్తర పదములు రెండును విశేషణము లైనచో విశేషణ ఉభయపద కర్మధారయమగును
ఉదా - శీతోష్ణములు

4) ఇది ఉపమానపదము పూర్వమందున్నచో ఉపమాన పూర్వపద కర్మధారయమగును
ఉదా - తేనె పలుకులు

5) ఇందు ఉపమానము ఉత్తర పదముగా నున్నచో ఉపమానోత్తరపద కర్మధారయమగును
ఉదా - పాదపద్మములు-పద్మములను బోలిన పాదములు

6) నామవాచకమును సంభావించు (తెలిపెడు) పదము పూర్వమందున్న యెడల సంభావనా పూర్వపద కర్మధారయమందురు
ఉదా - 1 దశరథమహారాజు
2 వింధ్యపర్వతము

7) అవధారణ పూర్వపద కర్మధారయ సమా సము (రూపక సమాసము) ఉపమాన ఉపమేయములకు అభేదము చెప్పబడినచో అది రూపక సమాస మన బడును

ఉదా - సంసారసాగరము-సంసార మనెడు సాగరము
జ్ఞానజ్యోతి-జ్ఞానమనెడు జ్యోతి

5 ద్విగు సమాసము - సంఖ్యావాచక శబ్దము పూర్వపద ముగా నున్నచో ద్విగుసమా సమనబడును

ఉదా - ముల్లోకములు - మూడులోకములు ముూడు సంఖ్యగలలోకము ల సప్తద్వీపములు-ఏడు ద్వీపములు సప్తసంఖ్యగల ద్వీపములు

6 ద్వంద్వసమాసము - ఉభయపదార్థప్రధానము ద్వంద్వ సమాసము అందుర ఇందు ఓ పి న్నియు విశేష్య ములైయుండును రెంటికంటె విశేష్యంబులధికముగ నున్నచో బహువ్రీహి ద్వంద్వమనబడును

ఉదా - తల్లిదండ్రులు అన్నదమ్ములు
రామలక్ష్మణభరతశత్రుఘ్నులు - బహువ్రీహి ద్వంద్వము

7 బహువ్రీహి సమాసము - అన్యపదార్థప్రధానము బహు వ్రీహి దీనియందు కిలవాడ కిలది అనుపదములు వచ్చును

ఉదా - పద్మాక్షుడు—పద్మములవంటి కన్నులు గల వాడు నిస్సంగుడు—సంగము లేనివాడు.

8. అవ్యయీభావ సమాసము - పూర్వపదము, తర్వాత ఉత్తర పదము కలిసి అవ్యయముగా పూర్వపదము లింగా సంఖ్య

ఉదా - కలిగినము యథాశక్తి మొ।

9 ఆలుక్సమాసము :- సమాసమున పూర్వపదాము కాకి-విభక్తిలోపి చెందే అలుక్సమాసము

ఉదా -యుధిష్ఠిరుడు—యుద్ధము నందు స్థిరుడు వాడు.
అ తేవాడి—సమాసము నందు లేని వాడు

సంస్కృత సంధులు

1 సవర్ణదీర్ఘసంధి - అ ఇ ఉ ఋ లకు సవర్ణములైన అచ్చులు పరమగుచో దీర్ఘమే ఆదేశముగా వచ్చును.

ఉదా - కృష్ణ + వేణు = కృష్ణవేణు
కవి + ఈశ్వరుడు = కవీశ్వరుడు
గురు + ఊపదేశము = గురూపదేశము
పితృ + ఋణము = పితౄణము

2 గుణసంధి - అకారమునకు ఇ ఉ ఋ ఌ లు పరమగుచో క్రమముగా ఏ ఓ అర్ అల్ లు ఆదేశములగును

ఉదా - దేవ + ఇంద్రుడు = దేవేంద్రుడు
గంగా + ఉదకము = గంగోదకము
రాజ + ఋషి = రాజర్షి

3 వృద్ధి సంధి - అకారమునకు ఏ ఐ లు పరమగుచో 'ఐ' కారమున ఓ ఔ లు పరమగుచో ఔ కార మును ఏకాదేశముగా వచ్చును

ఉదా - ఏక + ఏక = ఏకైక
సకల + ఐశ్వర్యములు = సకలైశ్వర్యములు
మహా + ఓఘము = మహౌఘము
మహా + ఔషధము = మహౌషధము

4 యణాదేశసంధి - ఇ ఉ ఋ లకు అసవర్ణములైన అచ్చులు పరమగునపుడు క్రమముగా య వ ర లాదేశమగును

ఉదా - అతి + ఆనందము = అత్యానందము
మధు + అరి = మధ్వరి
అతి + ఉగ్ర = అత్యుగ్ర
ధ్వని + అనుకరణము = ధ్వన్యనుకరణము
వాయు + ఆకాశము = వాయ్వాకాశము
గురు + అర్థి = గుర్వర్థి మొ

5 అనునాసికసంధి - వర్గాక్షరములకు 'న-మ'లు పర మగుచో అవి అనునాసికములుగా మారును

ఉదా - దిక్ + నభము = దిఙ్నభము
స్ఫురత్ + మూర్తి = స్ఫురన్మూర్తి
వాక్ + మయము = వాఙ్మయము
లసత్ + నామము = లసన్నామము
జగత్ + నాయకుడు = జగన్నాయకుడు
విద్వత్ + ముఖ్యుడు = విద్వన్ముఖ్యుడు

6 శ్చుత్వ సంధి - సకార తవర్గము కు శవర్ణచవర్గాక్షర ములు పరమగునపుడు వరుసగా శవర్ణ చవర్గాక్షరములే వచ్చును

ఉదా - మనస్+శాంతి=మనశ్శాంతి సత్+చరి తము=సచ్చరితము ఉత్+జ్వల=ఉజ్జ్వల తేజస్+శాలి = తేజశ్శాలి యావత్+ జీవము=యావజ్జీవము పుత్+జనకుడ = పుజ్జనకుడు

7 జశ్త్వసంధి - పరుషములకు వర్గతృతీయ చతుర్థాక్షర ములును హ-య-వ-రలను అచ్చులను పరమైన చో సరళములాదేశమగును

ఉదా - కకుప్+అంతము=కకుబంతము షట్+విధులు=షడ్విధులు సత్+గ్రంథము=సద్గ్రంథము తత్+ఆశ్రయము=తదాశ్రయము సంపత్+విఖ్యాతుడ=సంపద్విఖ్యాతుడు వాక్+ఈశుడు=వాగీశుడు మొ

8. విసర్గసంధి - సూ హ్రస్వ అకారము మీది విసర్గ మునకు వర్గ తృతీయ చతుర్థ పంచమాక్షరములును 'హ-య-వ-ర' లను నక్షరములును పరమైనచో విసర్గమునకును దానికి ముందున్న హ్రస్వ అ' కారము నకును 'ఒ' వచ్చును

ఉదా - మన + భారము = మనోభారము
తప + నియమము = తపోనియమము
వచ లావణ్యము = వచోలావణ్యము

సూ 2 - విసర్గమునకు క ఖ ప ఫ లు పరముగా వచ్చినచో విసర్గము నిలుచును
ఉదా - తప + ఫలితము - తప ఫలితము
తేజ + కీర్తి = తేజ కీర్తి మొ

సూ 3 - విసర్గమునకు శ ష స లు వర్ణములు పరముగా నున్నచో క్రమముగా శ ష స లు వచ్చును
ఉదా - చతు + శా = చ శ్శా
చతు + శబ్దములు = చతుశ్శబ్దములు మొ।

సూ 4 - విసర్గమునకు కొన్ని చోట్లందు లోపాగమము వచ్చును
ఉదా - ధను + బాణము = ధనుర్బాణము
చతు + అస్యుడు = చతురాస్యుడు
అంత + ఆత్మ = అంతరాత్మ
ధను + విద్య = ధనుర్విద్య
ఆశీ + నినాదము = ఆశీర్నినాదము మొ

9 తుగాగమసంధి - పదాంతమైన అచ్చునకు 'ఛ' కారము పరమైనచో నది ద్విరుక్తమగును ప్రాశ్యాచ్చు విహాదసది నిత్యము
ఉదా - వృక్ష + ఛాయ = వృక్షచ్ఛాయ నీ + ఛాయ = నీలచ్ఛాయ విషాద + ఛాయ = విషాదచ్ఛాయ దంత + ఛాయ = దంతచ్ఛాయ మొ।

0 ష్టుత్వసంధి - సకార తవర్గములకు షకార టవర్గములు పరములగు నపుడు షకార టవర్గములు వచ్చును

ఉదా - ధనుస్+టంకారము=ధనుష్టంకారము
తత్+కీ=తట్టీ మొ

పరసవర్ణ సంధి – (ద్విత్వలకార సంధి) - పదాంత మందలి తకారమునకు రెండవ పదమందలి ఆది 'ల' కారము పరముగానున్నచో రెండింటికి బదులు ద్విత్వలకారము వచ్చును

ఉదా విద్యుత్+లత=విద్యుల్లత
వియత్+లోకము=వియల్లోకము మొ॥

12 పూర్వ సవర్ణసంధి – వర్గము లందున్న మొదటి నాల్గవ వర్ణములకు 'హ' కారము పరముగ నచో ఆ వర్గమునందలి నాల్గవ వర్ణము వైకల్పికముగ ఆదేశమగును

ఉదా - తత్+హితము=తద్ధితము
షట్+హాయనులు=షడ్ధాయనులు
వాక్+హరి=వాగ్హరి మొ॥

13 ఛత్వ సంధి – క-చ-ట-త-ప లకంటె పరమైన 'శ' వర్ణమునకు 'ఛ' కారము వైకల్పికముగ వచ్చును 'శ' వర్ణము పరమగునపుడు 'త' కారమునకు 'ఛ' త్వము నిత్యముగ వచ్చును

ఉదా - శ్వక్ +శోభ=శ్వక్ష్ణభ శ్వశ్శోభ
అప్ +శీలము=అప్శీలము అప్శీలము
విద్యుత్ + శక్తి=విద్యుచ్ఛక్తి అని నిత్యము

14 సంస్కృత సమానసంధి - ద్యౌ: + పృథివీ = ద్యావాపృథివి 'ద్యో' శబ్దమునకు ద్యావాదేశము వచ్చినది

15 అక్ష + ఊహినీ=అక్షౌహిని
స్వ+ఈరిన్=స్వైరిన్
వ్ + ఊఢి=వ్యూఢి
వ్ + ఊహ = వ్యూహ
వీనికి గుణమునకు అపవాదముగ వృద్ధి వచ్చినది.
స్థూల+ఓతు =స్థూలోతు బింబ+ఓష్ఠము=బింబోష్ఠము
ఇచ్చట వృద్ధి రావలసియుండగా సమానమునందు వికల్పముగా పరరూపము వచ్చినది

తెలుగు సంధులు

సూచన తెలుగున దీర్ఘాచ్చులకు సంధి లేదు

1 అకార సంధి - సూ . - హ్రస్వమైన అకారమునకు అచ్చుపరమైన సంధి బహుళముగా నగు
బహుళమని చెప్పుటచే నామములందలి అకారమునకు శ్రేష్ఠవాచకములైన అయ్యాదులు పరమైన సంధి నిత్యముగానగు
రామ + అయ్య=రామయ్య సీత + అమ్మ=సీతమ్మ.

సూ ౭. :- మేనామల ఆకారమునకు అమ్మ కాన్సొనాన్ట
ను పై వైకల్పికముగాను
మేన+అత్త= మేనత్త మేనయత్త.

సూ. ౩ :- క్రీ వాచా, తల్లిను సంబోధన, ఆవధారణాదుల
మున్లైన వచనములందలి 'అ'కారమునకు ఇత్వసంధి
నిత్యమగును
మాత+ధరిత్రి=మాతృధరిత్రి అక్క+ధరి=అక్కధరి
చెలువుడే+ధనమే=చెలువుడే యీనమే
సీత+ఎఱుంగవ=సీత యెఱుంగదు

౭. యడాగమము - సంధిలేనిచోట స్వరంబుకంటె పరం
బయిన స్వరంబునకు యడాగమంబగు
మా+అమ్మ=మా యమ్మ మా+ఊరు=మాయూరు
మీ+ఇల్లు=మీ యిల్లు

౫. ఇకార సంధి - సూ 1 - మధ్యమ పురుష క్రియాంత మం
దున్న ఇకారమునకు సంధి నిత్యముగా నగు
వీరిరి+ఇపుడు=వీరిరిపుడు
వీరివి+అపుడు=వీరివపుడు

సూ ౭ - వీమ్యాదుల హ్రస్వేకారమునకు సంధి వైకల్పి
కముగా నగు
వీమ్యాదులనగా వీము-మరి-కిన్-ఆది-అవి-ధి-ధి
వీది-వీవి మొ
వీము+అంటివి=వీమంటివి వీముయంటివి
వారికిన్+ఇచ్చె=వారికినిచ్చె వారికిచ్చె

సూ. 3 - క్త్వార్థక ఇకారమునకు సంధి లేదు
వచ్చి+ఇచ్చెను=వచ్చి యిచ్చెను

4 ఉకార సంధి - సూ 1 - ఉత్తున కచ్చు పరమగునపుడు సంధి నిత్యముగా నగును
రాముఁడు+అతడు=రాముఁడతడు
భీముఁడ+ఇతడు=భీముఁడితడు

సూ 2 ప్రథమేతర విభక్తులందలి ఉకారమునకును శతృర్థకు వర్ణమందున్న ఉకారమునకును సంధి వైకల్పికముగ నగును
నన్నున్+అడిగె=నన్ననడిగె, నన్నడిగె
చూచుచున్+ఉండెను=చూచుచుండెను
చూచుచు నుండెను
శతృర్థకు వర్ణమనగా వర్తమానకాలపు అర్థమును తెలుపు 'చున్' ప్రత్యయము

5. ఆమ్రేడిత సంధి - సూ 1 - అచ్చున కామ్రేడితంబు పరంబగునపుడు సంధి తఱుచుగ నగు
కొర+ఓర=ఓరొర
ఓహో+ఓహో=ఓహోహో

సూ 2 - ఆమ్రేడితంబు పరమగునపుడు కడాదుల తొలి యచ్చుమీది వర్ణములకెల్ల నదంతంబగు ద్విరుక్త టకారంబును
కడ+కడ=కట్ట కడ
తుద+తుద=తుట్ట తుద

సూ 3 - ఆమ్రేడితం ఉ వర్ణంబునపుడు విభక్తిలోపంబు బహుళంబుగా నగు

అప్పటికిన్ + ఆప్పటికిన్ = అప్పటప్పటికిన్ అప్పటికప్పటికిన్
ఇంటన్ + ఇంటన్ = ఇంటింటన్ ఇంటనింటన్
ఊరన్ + ఊరన్ = ఊరూరన్ ఊరనూరన్

ఇంచుక నాడు శబ్దములకు బహుళ గ్రహణముచేత అంత్యమాక్షరము లోపంబగు

ఇంచుక + ఇంచుక = ఇంచించుక ఇంచుకించుక
నాడు + నాడు = నానాడు నాడునాడు

సూ 4 - అందదుకు పరిభృతులు యథా పరియోగంబుగ గ్రాహ్యంబులు

అదుకు + అదుకు = అందదుకు చెర చెర = చెచ్చెర
మిట్లు + మిట్లు = మిఱుమిట్లు మొ

5 గసడదవాదేశసంధి - సూ - పరిభమావిభక్తి మీది పరమములకు గసడదవలు బహుళముగానగు

వాడు + కొట్టె = వాడుగొట్టె వాడుకొట్టె అవుడు + చనియె = అవుడు సనియె అవుడు చనియె
నీవు + టక్కరివి = నీవుడక్కరివి నీవుటక్కరివి మేలు + చేకురు = మేలుసేకురు మేలుచేకురు
విందు + చేయు - విందుసేయు విందుచేయు

సూ 2 - ద్వంద్వంబునందు పదంబులపై వరుసములకు గ - స-డ-ద-వ లగు

కూర + కాయ=కూరగాయలు కాలు+చేయి=కాలుచేతులు

టక్కు + టెక్కు=టక్కుటెక్కులు
తల్లి + తండ్రి=తల్లిదండ్రులు
ఊరు + వల్లె=ఊరవల్లెలు

7 విసంధి - సూ 1 - ప్రకృతంబుమీది అనంయుక్త హల్లునకు ద్విత్వంబు బహుళంబుగా నగు
ఉదా - అ + కన్య=అక్కన్య

సూ 2 - ద్విరుక్తంబగు హల్లు వరంబగునప్పుడు ఆచ్చికంబగు దీర్ఘంబునకు హ్రస్వంబగు
ఉదా - ఆ + కన్య=అక్కన్య
ఇట్లే ఏ + విధము=ఎవ్విధము
ఈ + చోటు=ఇచ్చోటు మొ!

సూచన - బహుళ గ్రహణంబుచే ఊష్మశేషంబులకు ద్విత్వంబు లేదు

ఉదా -ఆ + రూపము=ఆరూపము ఆ + హాయము-ఆహాయము మొ

8 ప్రుతసంధి - సూ - దుశ్చ్రవృతికము మీది వరుసములకు సరళములగు

ఉదా - వూచెను + కలువలు=వూచెను గలువలు

సూ 2 - ఆదేశసరళములకు ముందున్న ద్రుతమునకు బిందు సంశ్లేషలు విధానమగు

ఉదా - పూచెను గలువలు = పూచెంగలువలు
(పూర్ణబిందువు)

పూచెఁగలువలు (ఖండబిందువు)
పూచెవ్గలువలు (సంశ్లేషము)

తోచెను జుక్కలు=తోచెంజుక్కలు
తోచెఁజుక్కలు
తోచెన్జుక్కలు

సూచన - సంశ్లేషంబనగా మీది హల్లుతోఁగూడు కొనుట

స్వత్వంబు అనగా ఉన్నరూపము ఉన్నట్లుగనే యుండుట

ఉదా - పూచెను గలువలు=పూచెను గలువలు

సూ 3 - ద్రుతమునకు సరళస్థిరంబులు పరమగునపుడు లోపసంశ్లేషములు విధానమగు

ఉదా - వచ్చెను+గోవులు=వచ్చెగోవులు
వచ్చెన్గోవులు.

మెఱసెను+ఖడ్గము=మెఱసెఖడ్గము మెఱసెన్ఖడ్గము

సూ 4 - వర్గయుక్తసరళములు వరంబులగునపు డొకానొకచో ద్రుతంబునకు పూర్ణబిందువును గానంబడియెడి.

ఉదా - వచ్చెన+ధాత్రీపతి=వచ్చెం ధాత్రీపతి
పాడెను+గంధర్వుడు=పాడెంగంధర్వుడు
కన్+దోయి=కందోయి మొ।

9 'పు ంపు' ఆదేశసంధి - కర్మధారయమునందు మువర్ణక మునకు పు ంపులగు
ఉదా - సారము+ధర్మము=సారపుధర్మము
చెట్టిదము+తోమరము=చెట్టిదపుతోమరము
దంతము+బరణి=దంతపుబరణి మొ

10 టుగాగమసంధి - సూ - కర్మధారయంబులం దుత్తుకచ్చు పరంబగునపుడు టుగాగమంబగు
ఉదా - కటకు+అమ్మ=కటకుటమ్మ
సరసపు+అలుక=సరసపుటలుక

సూ 2 - కర్మధారయంబునందు పేర్వాది శబ్దంబుల కచ్చు పరంబగునపుడు టుగాగమంబగు
ఉదా - పేరు+ఉరము=పేరుటురము పేరురము
చిగురు+ఆకు=చిగురుటాకు చిగుటాకు

1 ద్విరుక్త టకారసంధి - సూ 1 - కొఱు చిఱు కడు, నడు నిడు శబ్దమున ఱ డల కచ్చు పరంబగు నపుడు ద్విరుక్త టకారంబగు
ఉదా - కొఱు+ఉసుపు=కొట్టుసురు.
చిఱు+ఎలుక=చిట్టెలుక
కడు+ఎదురు=కట్టెదురు
నడు+ఇల్లు=నట్టిల్లు
నిడు+ఊర్పు=నిట్టూర్పు

12 పూర్వపవర్ణక సంధి - కొండొకచో సవర్ణసంబున నామ్యాది కనుమ్యాది శబ్దము మువర్ణ బుసకు పర్ణ వర్ణకంబు గు

ఉదా - నాపు + చేసు = నాపచేసు
ఇనుము + పెట్టె = ఇనపపెట్టె
అమ్మ + శయ్య = అంశయ్య
నాము + రాశ్మ = నాపరాశ్మ
వేము + చెట్టు = వేపచెట్టు
జనుము + నార = జనుపనార

13 రుగాగమ సంధి - సూ - పేదాది శబ్దములకాలు శబ్దము పర ఒగుసపుమ కర్మధారయంబుసందు రుగాగమంబగు

ఉదా - పేద + ఆలు = పేదరాలు
ముద్ద + ఆలు = ముద్దరాలు

సూ 2 - కర్మధారయంబునందు తత్సమంబుల కాలు శబ్దము పరంబగునపుడు అత్వంబున కుత్వంబును రుగాగమంబునగు

ఉదా - ధీర + ఆలు = ధీరురాలు
గుణవంత + ఆలు = గుణవంతురాలు
పూజ్య + ఆలు = పూజ్యురాలు
ప్రియ + ఆలు = ప్రియురాలు
భక్త + ఆలు = భక్తురాలు

4 నుగాగమ సంధి - సూ - షష్ఠీసమానమునం
నుకార రుకారముల కచ్చు పరంబగునపుడు నుగాగమం
బగు

ఉదా - రాజు + ఆజ్ఞ = రాజు నాజ్ఞ
పితృ + ఆనతి = పితృనానతి

సూ 2 ఉదంత తద్ధర్మార్థక విశేషణమున కచ్చు పరంబగు
నపుడు నుగాగమంబగు

ఉదా - చేయు + అతడు = చేయునతడు
చూచు + ఎడ = చూచునెడ

సూ 3 - ఉదంత స్త్రీనపుంబులకును పు ంపులకును పరుష
సరళములు పరములగునపుడు నుగాగమంబగు

ఉదా - పెట్టిదపు + తోమరము = పెట్టిదపుందోమరము
కడుపు + చిచ్చు = కడుపుంచిచ్చు
వాలు + కంటి = వాలుంగంటి

సూ 4 ఉదంత స్త్రీనపుంబులకును పు ంపు లకును అదంత
గుణవాచకములకును తపంబు పరంబగునపుడు నుగాగ
మంబగు

ఉదా - పొగడు + తనము = పొగడుఁదనము
పొగడుందనము పొగడుద్దనము
తెల్ల + తనము = తెల్లఁదనము తెల్లందనము
తెల్లద్దనము

15 దుగాగమ సంధి - నీ నా తన శబ్దములకు నుత్తర పదంబు పరంబగునపుడు దుగాగమంబు విభాషనగు

ఉదా - నా+జిహ్వా=నాదు జిహ్వ నా జిహ్వ
నీ+కరుణ=నీదు కరుణ నీ కరుణ
తన+రాక=తనదు రాక తన రాక

16 పాగాది సంధి - సూ 1 - సమానంబునం బాగాదులఁ దొలి యున్నవిధి వర్ణంబులకెల్ల లోపంబు బహుళంబుగా నగు

ఉదా - పాగత+ధిల్లు=ప్రాయిల్లు ప్రాతయిల్లు
అళు+దూడ=అ దూడ అవుదూడ

సూ 2 - లుప్తకేమంబునకు పరుషములు పరంబగునపుడు నుగాగమంబగు

ఉదా - 'పాగత+కొంపు' అని యుండగా మొదటి సూత్రముచే 'పాగ+కొంపు' గా మారి ఈ సూత్రముచే 'పాగన్+కొంపు' అగును తరువాత దుగత కార్యముతో వచ్చి 'ప్రాఁగొంపు' అగును
అటులే కోవ+కన్న=కోఁగన్న
కొంపు+తరిరాకు= కొందరిరాకు
కొంపు+చిత్తరు=కొం బత్తరు
కోత+చిత్తరు=కోఁబత్తరు

సూచన - పాఠాంతరములు బహువచనములు బరమైనచో పై రెండు సూత్రములందు ఆ పిమ్మట ద్రుతకార్యములు వచ్చు రెండు సూత్రములు వ్యాయవలయును ఇతరమైన చోటులందు మొదటి సూత్రమును వ్యాయవలెను

సూ 3 - క్రొత్త శబ్దమున కాద్యక్షర శేషంబునకు కొన్ని యెడల సుగాగమంబున కొన్నియెడల మిగాది వాల్లునకు ద్విత్వంబునగు

ఉదా - క్రొత్త+బసిడి=కొంబసిడి
కొత్త+చెమట=క్రొంజెమట
క్రొత్త+కార=క్రొక్కారు
కొత్త+తావి=క్రొత్తావి
క్రొత్త+గండి=క్రొగ్గండి

సూచన - ఒహాళి గ్రహణముచే 'కొగబువు' అని లుప్త శేషమునకు దీర్ఘము ఉన్నది

సూ 4 - అన్యంబులకు సహిత మిక్కార్యంబు కొండొకచో గానంబడియె డి

ఉదా - బది+తొమ్మిది=బందొమ్మిది
తొమ్మిది+బది=తొంబది వాక+చెఱగు=వంచెఱగు
నగము+కోర=నంగోరు విండు+నెఱ=నివ్వెర
నెఱ+తి=నెత్తి నెఱ+నడుము=నెన్నడుము
నెఱ+ముగి=నెమ్ముగి నెఱ+వడి=నెవ్వడి

ఇవి పాక్షికాదులలో చేరకున్నను పరుషములు పరమగు నపుడు లోప సుగాగములును ఇతర హల్లులు పరమైనపుడు లోపద్విత్వము లగునని యెఱుఁగవలయును

17 పడ్వాది సంధి - సూ 1 - పడ్వాదులు పరంబగు నపుడు మువర్ణకమునకు లోప పూర్వ బిందువులు విభాషనగు

ఉదా - సంతోషము+పడు=సంతోషపడు
సంతోషంపడు
పదము+పడ=పదపడు పదంపడు
ఆయాసము+పడ=ఆయాసపడ ఆయాసంపడు
ఇష్టము+పడు=ఇష్టపడు ఇష్టంపడు
మోసము+వుచ్చు=మోసవుచ్చు మొ

8 సూ చేత తోడ వలన ల కిత్వంబు సమాసములందగు
ఉదా - నా తోడన్+చెలిమి=నాతోడి చెలిమి
నీ చేతన్+ప్రోవు=నీ చేతి ప్రోవు
ఇతరుల చేతన్+బొమ్మ=ఇతరులచేతి బొమ్మ

19 దుగ్గకార సంధి - సూ - చువర్ణంబుతో గూడిన దుగ్గకారంబునకు తకారంబగు

ఉదా - వచ్చు+దురు=వత్తురు
ఇచ్చు+దును=ఇత్తును.
ఓచ్చు+దును=ఓర్తును

20 సూ - పగశాబుల బహువచన లకారంబునకు రేఫంబగు

ఉదా - పగతు + లు = పగతురు

21 సూ - అదంతంబయి దీర్ఘపూర్వలోపధంబయిన మహత్తునాది విభక్తి లకారంబునకు రేఫంబగు

ఉదా - కాల + లు = కాలురు

నృపాల + లు = నృపాలురు

భూపాల + లు = భూపాలురు

22 సూ 1 - ప్రథమాంతంబులగు యుష్మ దస్మ ద్విశేషణంబుల రేఫత్వంబున వుత్తు లును బహుత్వంబున కు-ములు సంకాగమంబులు ప్రాయికంబుగనగు

ఉదా - ధన్యలు + రు = ధన్యులురు

ధన్యుడు + వు = ధన్యుడవు

సూ 2 - ఈ యాగమంబులు పరంబులగునపు డుత్వంబున కత్వంబగు

ధన్యులారు ధన్యుడవు

23 లు ల న ల సంధి - లు-ల-న లు పరమైనపుడు డొకానొక చోట నుపధర్ణమునకు లోపమును తత్పూర్వ స్వరమునకు దీర్ఘమును విధానమగు

ఉదా - రత్నము + లు = రత్నాలు

మాత్రము + న = మాత్రాన

ఎకరము + లు = ఎకరాలు

24 'డు' లోప సంధి - నూ - సమానాధికరణంబగు
ను త్తరపదంబు పరంబగునపుడు 'మూడు' శబ్దముపరవి
ధు వర్ణంబునకు లోపమును బొంది పొల్లుపడు ద్విత్వంబు
నగు

ఉదా - మూడు + జగములు = ముజ్జగములు

నూ 2 - ద్విత్వ మగంబగు పొల్లు పరంబగు నపు
డాశ్చికంబు వీర్ఘ మయితకు ప్రాశస్త్యంబగు

ఉదా - మూడు + జగములు = ముజ్జగములు
మూడు + చిచ్చులు = ముచ్చిచ్చు
పై రెండు నూత్రిములు వాక్యవలయును

నూ 3 - ఆచ్చిక ద్విగువున శేక వచనంబు ప్రాయికంబుగ
నగు

ఉదా - ముక్కంటి, వలువ
బహుప్రీహిని సమాసాంతకార్యంబులుం
గానంబడియెడి

25 నూ బహుప్రీహిని స్త్రీ వాచ్యంబగుచో నుభయానంబు
బొంది మేనుపడు బోడియగు.

ఉదా - అలరు + మేను = అలరుఁబోడి
వూవు + మేన = వూఁబోడి

26 నూ అరివర్ణకంబు మతుబర్థంబున జాలాదుల కగు
ఉదా - జాల + అరి = జాఱి

27 అనుకరణ సంధి - సూ 1 - విసర్గంబున కనుకరణంబున లోపంబగు

ఉదా - వర్ధతాం శ్రీ +అనియె=వర్ధతాం శ్రీయనియె

సూ 2 - అనుకరణంబున నమశ్శబ్దము తుది యత్తున కార్యము విభాషనగు

ఉదా - తుభ్యం నమ +అనె=తుభ్యం నమోయనె తుభ్యం నమయనె.

ఓకారోకారో నమశ్శబ్దమునకు గాక ఇతరములకు గూడ నీ కార్యము చూపబడి

ఉదా - గతాను గతికోలోకో యటంచున్=గతాను గతికోలోక +అటంచున్

ఇచట అకారమునకు 'ఒ' కారము వచ్చినది.

సూ 3 - అనుకరణ మునందు తుది హల్లునకు ద్విత్వంబగు

ఉదా - కింతత్ +అనియె=కింతత్తనియ

కస్త్వమ్ +అనియె=కస్త్వమ్మనియె

సూ 4 - అనుకరణంబునం దహమాదుల మకారంబునకు ద్విరుక్తి విభాషనగు

ఉదా - దాసోహం+అనె=దాసోహమ్మనె దాసోహమనె

సూ 5 - ఉదంత నామంబున కనుకరణంబునందు వుగాగమంబగు

ఉదా - ఇయుధేను +అనె=ఇయుధేనువనె.

28 సూ – – నాతుజ విశేషణ భావార్థ పూర్వ వ్యవహిత అవ్యవహిత కర్మపద కర్మళకు తఱు చుగా 'యొక్క' షష్ఠియగును

నా చేసిన పుణ్యము=నా యొక్క చేసిన పుణ్యము

సూ 2 – యొక్కకు లోపంబు బహుళంబుగా నగు

ఉదా – నా యొక్క చేసిన=నా చేసిన

మేము యున్న=మాయున్న

29 ఇత్రత్యయాంత అవ్యయంబునకు సంధియు చూవల్లడి

ఉదా – అంది + ఇచ్చు=అందిచ్చు

30 అఁట ఇఁక చుఁడు శబ్దములం దవ్వ నడి తొలి హ్రస్వంబుమీద ఖండబిందువును దుర్గితంబునకు లోపంబున లేవు

ఉదా – ము ందు + కొంగు=ముంగొంగు

కన్ + దోయి=కందోయి

కొత్త + కసిడి=క్రొంబసిడి మొ॥

3 సమాసంబుల దుర్గితంబునకు లోపంబగు

ఉదా – ఎల్ల కలుషములు

32 సమాసంబుల ద్రుతంబునకు స్వత్వంబు లేదు

ఉదా – తలఁపాలు ఊరఁబాది తోడఁబుట్టువు

33 బహువచనంబు పరంబగునపుడు చేను పేను మీను శబ్దముల నువర్ణంబు లోపించు

మీను + లు = మీలు

పేను + లు = పేలు

చేను + లు = చేలు

34 కొలన్వాదుల నువర్ణమునకు 'కు' అగు బహువచనంబు పరంబగునపుడు నిత్యముగానగు

ఉదా - కొలను + లు కొలకు కొలకులు

మాగాను + లు = మాగాకు మాగాకులు

కోలను + లు = కోలకు కోలకులు

35 బహువచనము పరంబగునపుడు ఆవు ప్రభృతుల తుది యక్షరమునకు లోపంబు విభాషనగు

ఉదా - ఆవు + లు = ఆ × ఆవులు

చుట్టము + లు = చుట్టలు చుట్టములు

36 ఆచ్చిక సమూహమునందు తత్సమచుగా వర్ణలోప వర్ణాగమ వర్ణాదేశాది వికారములు నిత్యమైకల్పికముగ నగును

ఉదా - అంత + చారు = అందాచారు

నగము + శాలు = సాశాలు

వీడు + వది = డెబ్బది

మూడు + నాళ్ళు - మూన్నాళ్ళు

ఇంత + దనుక = ఇందనుక

నిక్కము + కల = నిక్కమ

37 'ఎడు' తల ద్రుతమున కచ్చు పరంబగునపుడు మకారంబగు

ఉదా - చేసెడున్ + అనియె=చేసెడుమనియె
కావుతన్ + అని=కావుతమని

38 విద్ధ్యాట్టుల వికారంబునకు లోపంబు విధానమగు భూత కాలవ్యక్రియను 'లిట్' అందురు తద్ధర్మకాలవ్యక్రియను 'లాట్' అందురు

ఉదా - వగచెదు + వు=వగచెదు కంటి + వీ=కంటివి
వచ్చితివి + అనియెదు=వచ్చితినియెదు

39 అచ్చుపరమైనచో సమానములందు 'పెను'మున్నగు వాని తుది హల్లునకు ద్విత్వము వచ్చును

ఉదా - పెను + ఉరము=పెన్నురము

40 సూ 1 - ప్రథమవిభక్తి పరుషములకు క న ద ద వలు బహుళముగా నగు

ఉదా - నలు + కడలు=నలుగడలు

సూ 2 - పదాంతయుక్తమైయసంయుక్తంబులైన 'ను-లు-రు ల యుత్వంబునకు లోపంబు బహుళంబుగ నగు

ఉదా - నగ్గడల

సూ 3 - ఆచ్చిక ద్విగువున కేకవచనంబు ప్రాయికంబుగనగు

ఉదా - పల్లక నల్లిక్క-

41. ఎకాదు లనుభవ్యయుక్తములగునపుడు 'ముఁ' లకు 'వ్రఁ రుఁ' యగు

ఉదా - వినవె వినరె మొ।

67 016

42 అక్కటాదుల జడ్డకు లోపంబు విభాషనగు
ఉదా - అక్కట-అకట అయ్యారె-అయారె
తల్లిదండ్రులు-తలిదండ్రులు

43 అ+చోటు=అచ్చోటు అచ్చటు అచటు త్రికసంధి సూత్రము వలన 'అచ్చోటు' వచ్చును
సూ - కృతత్రయస్వంబగు త్రిరంబయింది 'చోటు' శబ్దంబు పరత్వంబున కత్వహస్వంబులు విభాషనగు
ఎచ్చోటు - ఎచ్చటు అక్కటాదుల జడ్డకులోపము రాగా 'ఎచట'

44 అవదాద్యంతంబయి యసంయుక్తంబయిన గకారంబు నకు వకారంబు విభాషనగు
ఉదా - పలుగురు-పలువుర పగలు-పవలు మొ।

45 సూ - బహువచనము పరంబగునపుడు డ-ల-ట-రల యుత్వంబునకు లోపంబు బహుళంబుగానగు
ఉదా - నాడి+లు=నాడ్+లు

సూ 2 - బహువచన సంశ్లిష్ట బులై యాస్యాంతంబులైన డకార లకారంబులకు సాధు లకారము (ళ) నిత్యముగానగు
ఉదా - నాడ్+లు=నాళ్+లు=నాళ్ళు

46 ఒకానొకచో నామంబు సంశ్లిష్ట బహువచనాంత తుల్య మై బహువచన బు నైనయు
ఉద - కాళ్ళ+లు=కాళ్ళలు నీళ్ళ+లు=నీళ్ళలు

47 కొన్నియెడల ద్రుతంబుపూర్వ నకారంబు గానంబడియెడి
ఉదా - రయంబునన్నెగసి—ఱిదియున్నాక—
దివంబునుంబోలె

48 నిందయందామ్రేడితంబు నాద్యక్షరములకు హ్రస్వ
దీర్ఘంబులకు గీలగ
ఉదా - రాముడు-గీముడు హరి-గిరి తరము-గిపము
దానము—గీనము మొ

49 అంద్వాదుల కలిగాగమంబు సము సంబునంగరు
ఉదా - నా యందున్ + కరణ=నాయందలి కరణ

తద్ధితములు

నామవాచకములకంటెను కొన్ని విశేషణములకంటెను
అర్థవిశేషమందు విధింపఁబడు ప్రత్యయమును 'తద్ధి
తము' లందురు

ఉదా - విల్లు - విలుకాడు నల్ల - నల్లదనము
జాల - జాలి ఆట - ఆటకత్తియు
సుందర - సౌందర్యము పెద్ద - పెద్దతనము
మోకాలు - మోకాలి బంటి దోసిలి -
దోసెడు
వీశ - వీశెడు ముక్క - ముక్కిడి
చాకి - చాకిత పగలు - పగటాడి
అగ్గము - అగ్గలిక

కొన్ని తెలుగు తద్ధితములు - తద్ధితాంత రూపములు

1 భావార్థమునందు తన ఆఱ ఇమి న కార మొదలగు ప్రత్యయములు వచ్చును

తన — నల్ల - నల్లదనము
పిరికి - పిరికితనము
కొత్త - కొత్తదనము
మగ - మగతనము
పెద్ద - పెద్దరికము
దొర - దొరతనము

ఆఱ — బీద - బీదతనము
పేద - పేదతనము
మిండ - మిండతనము
మేన - మేనతనము
చిన్న - చిన్నతనము
చుట్టము - చుట్టరికము

ఇమి — కడు - కడిమి
చెలి - చెలిమి
మేలు - మేలిమి
వేడి - వేడిమి
వాడి - వాడిమి
పేరు - పేరిమి
పోడు - పోడిమి

న ° — నల్ల - నల్లన
తెల్ల - తెల్లన
పుల్ల - పుల్లన
చప్ప - చప్పన
కమ్మ - కమ్మన
తియ్య - తియ్యన

కార — నుడి - నుడికారము
చెలి - చెలికారము
నయ - నయగారము

2 స్వార్థమున ఉక ఇక ఇడి ఇత ఇరి ఇద ఈ మొ॥ ప్రత్యయములు వచ్చును

ఉక - నారి - నారుక చిటు - చిటుకక
నెల - నెలతుక వెలది — వెలతుక
పడతి - పడతుక మేత - మెలతుక

ఇక — అగ్గలము - అగ్గలిక ఒమ్ము - ఒమ్మిక
అరమర -అరమరిక నడవడి - నడవడిక
మాన - మానిక మెలి - మెలిక
వాడు - వాడిక పొత్తి - పొత్తిక

ఇడి — తెలివి - తెలివిడి విను - వినికిడి

ఇత — ఇంపు - ఇంపితము పోరు - పోరితము

ఇరి — చలి - చలిమిరి

ఇద — చెట్టు - చెట్టిదము తప్పు - తప్పిదము

ఈ — సాలె- సాలీడు మొక్కలు-మొక్కలీడు
కల్లరి - కల్లరీడు అటమటము- అటమటీడు

3 మతుఁ ర్థమునంద కా క త్తియలు అరి ఇ త ఆఁడి
ఇఁడి మొ వ్యత్యయములు వచ్చును
ఆట - ఆటకాడు } ఒయారము - ఒయారి
ఆటక త్తియ } మిటారము - మిటారి
అందము - అందగాడు } చాకి - చాకిర
అందగ త్తియ } పాలె - పాలెర
జాలము - జాలరి చిన్నె - చిన్నెలాఁడి
కల్ల - కల్లరి వగ - వగలాఁడి
ముక్కు - ముక్కుఁడి
సిగ్గు - సిగ్గిడి

4. మానార్థమున ఎము ఁలి మొ వ్యత్యయములు
వచ్చును
తూము - తూమెడ గంప - గంపంత
ముంత - ముంతెడు కాసు - కాసంత గంప - గంపెడు

5 దహ్నార్థమున బంటి కొలది యగును
మోకాలిబంటి మోఁకాటి కొలది
ఓమ్మునంటి ఓమ్ముకొలది

6 అపత్యార్థక తద్ధితము
జనకుడు—జానకి
పరిక్షితుడు - పారీక్షితుడు
దశరథుడు—దాశరథి
ద్రుపదుడు—ద్రౌపది
సత్యవతి—సాత్యవతేయుడు
గంగ—గాంగేయుడు

కృత్తులు లేక కృదంతములు

ధాతువులపై చేరు ప్రత్యయములను కృత్తులు లేదా అనగా వ్యుత్పన్న ములను క్రియాకృత్యయములకంటె భిన్నమైన ప్రత్యయము లని యంటిమని మనము గతి కృదంతము లని వ్యవహరించుట కలదు.

ఇవి క ఇమి త అని మూడు విధములు అగును. ఆ ఒక్కొక్కటి ఏ ఏ తెలుగు కృత్ప్రత్యయములు

1 క - ధాతువు కృదంతము ధాతువు కృదంతము

అలుగు	- అలక	తునుగు	- తునక
ఆగు	- ఆక	పోవు	- పోక
ఎఱుగు	- ఎఱుక	వచ్చు	- రాక
మూవు	- మూక	కినియు	- కినుక

2 ఇమి - ఓరుచు - ఓరిమి కూరుచు - కూరిమి

కలుగు	- కలిమి	శాలు	- శాలిమి
నేరుచు	- నేరిమి		

3 త - అయు - అలత కోయు - కోత

వ్రాయు	- వ్రాత	ఆవులించు	- ఆవలింత
సకిలించు	- సకిలింత	ఇకిలించు	- ఇకిలింత
చేయు	- చేత	వ్రేయు	- వ్రేత

4 కువ - అడగు - అడఁకువ పెనగు - పెనకువ
వేగు - వేకువ లోగు - లోకువ
పొలయు - పొలకువ కలగు - కలకువ

5 ట - డూపు - డూట ఆడు - ఆట
పాడు - పాట ఓడు - ఓట
కుండు - కుంట మండు - మంట
వండు - వంట తేఱు - తేట

6 టు - చెడు - చేటు కిరచు - కాటు
పొడచు - పోటు వ్రేయు - వ్రేటు
వీయు - వీటు పొరకడు - పొరపాటు

7. వ - తిరియు - తిరివము పొలయు - పొలవము
కలియు - కలవము మురియు - మురివము
వలియు - వలివము

8 న - అప్ప - అప్పన దీవ - దీవన
మన్న - మన్నన తెల్ల - తెల్లన
వీచు - వీవన వుల్ల - వుల్లన

9 వు - మేయు - మేపు కాచు - కావు
చూచు - చూవు తలచు - తలవు
తోచు - తోవు గెలుచు - గెలువు

10 ఇక - అలయు - అలసిక అమరు - అమరిక
కోరు - కోరిక పొందు - పొందిక
తీరు - తీరిక ఓపు - ఓపిక

1 బడి - కట్టు - కట్టుబడి సాగు - సాగబడి
మొక్కు - మొక్కుబడి పెట్టు - పెట్టుబడి
12 గడ - చేసు - చేసగడ మను - మనుగడ
కన్ను - కన్నుగడ విఱుగు - విఱుగడ
3 వు - మను - మనవు కాచు - కావు
పూచు - పూవు చచ్చు - చావు
కొలుచు - కొలువు నిలుచు - నిలువు
4 అ - గీయు - గీఅ ఎండు - ఎండ
పాయు - పాయ కాయు - కాయ
వ్రాయ్యు - వ్రాఱ్యు తునియు - తునియ
15 ఆకము - అమ్ము - అమ్మకము పంపు - పంపకము
వండు - వంటకము పెంపు - పెంపకము
అద్దు - అద్దకము దంచు - దంపకము
16 డు - దంచు - దంపుడు పెంచు - పెంపుడు
విరుగు - విరుగుడు మాయు - మాపుడు
దిగు - దిగుడు అల్లు - అల్లుడు
7 వడి - నడచు - నడవడి కొలుచు - కొలువడి
గెలుచు - గెలువడి

కొన్ని విశేష రూపములు

వినుకలి - వినికిడి ముదియ - ముదుసలి
దాచు - దాపురము కాచు - కాపురము
చేయు - చేయి తెలియు - తెలివి
విరియు - విరివి తనియు - తనివి

అలంకారములు

శరీరమునకు ఆభరణాదులు ఎటుల అలంకారమగునో అటులనే కావ్యమునకు శోభను గూర్చునవి అలంకారములు శబ్దమై చిత్రించలన శోభను గూర్చునవి శబ్దాలంకారములనియు అర్థమై చిత్రించే శోభను అర్థమున గూర్చునవి అర్థాలంకారములనియు రెండు విధములుగా విభజింపబడును

అనుప్రాసము యమకము ముక్తపదగ్రస్తము మొదలగునవి శబ్దాలంకారములు ఉపమ ఉత్ప్రేక్ష రూపకాదులు అర్థాలంకారములు

శబ్దాలంకారములు.

1 అనుప్రాసము - ఒకమారు వచ్చిన యక్షరములు లేక పదము లేక పలుమార్లు వచ్చుట అనుప్రాసాలంకార మగును లేక సమాసాంతములం దేకధ్వని వర్ణముల గూర్చుటను అనుప్రాసాలంకార మందురు

ఉదా - పుండరీకముల ఖండించుచు
సాలుగుల నలుగుం బడజేయుచు

2 రామ విశాలవిక్రమ పరాజిత
భార్గవరామ సద్గుణస్తోమ

2 ఛేకానుప్రాసము - స్వరసహితములగు హల్లుల జంటలకు వ్యవధానము లేకుండ ఆవృత్తి కల్గిన ఛేకానుప్రాస మగును

ఉదా - రామిరామా యటంచునా రాజసుతుడు
కృష్ణ కృష్ణాయట చునాకీర మాణి

3 వృత్త్యనుప్రాసము - ఒకే హల్లు పలుమార్లు అనేక స్థానముల నావృత్తియైన వృత్త్యనుప్రాసాలంకార మగును

ఉదా - మందారమకరంద మాధుర్యమునదేలు
మధుపంబువోవునే మదనములకు

4 లాటానుప్రాసము - అర్థభేదము లేకుండినను తాత్పర్య భేదము గల శబ్దము పునఃపునరుక్తిని పొందిన లాటానుప్రాసమగును

ఉదా - కమలాక్షు నర్చించు కరములు కరము లు
శ్రీనాథువర్ణించు జిహ్వ జిహ్వ

5 యమకము - అర్థభేదము కలుగునటుల అచ్చుల హల్లుల సముదాయమున నావృత్తిగల్గిన యమకమగును

ఉదా - లేమా దనుజుల గెలువగలేమా

6 ముక్తపదగ్రస్తము - విడిచిన పదములు అవ్యవధానముగ మరల గ్రహించినచో ముక్తపదగ్రస్తాలంకారమగును

ఉదా - 1) యమునా తీర విహార హారస
దృశోద్యత్కీర్తి సంభార
2) ఇంటికి దెచ్చు తెచ్చినదళ్కి
నాతిథ్యమిచ్చు

2 అర్థాలంకారములు -

1 ఉపమాలంకారము :- ఉపమానోపమేయములకు మనోజ్ఞ మగు సాదృశ్యము చెప్పబడినచో ఉపమాలంకార మగును

ఉదా - 'ఓ కృష్ణా నీ కీర్తి హంసవలె నాకాశగంగలో విహరించుచున్నది' ఇందు హంస ఉపమానము కీర్తి ఉపమేయము ఆకాశగంగలో విహరించుట సమాన ధర్మము 'వలె' అనునది ఉపమావాచకము ఇందు కృష్ణుని కీర్తి హంసలో పోల్చి ఆకాశగంగలో విహరించుట అను చక్కని ధర్మము చెప్పుటచే ఇది ఉపమాలంకారమగును

2 రూపకాలంకారము - విషయమును (ఉపమేయము) విషయి (ఉపమానము) యొక్క అభేదము వలన కలిగిన తాద్రూప్యముచే రంజింపజేయుట రూపకాలంకార మగును లేక ఉపమేయమునందు ఉపమాన ధర్మ మారోపింపబడినచో రూపకాలంకార మగును

ఉదా -'అజ్ఞానాంధకారమును విజ్ఞానజ్యోతి వలనపోగొట్టుము ఇందు అజ్ఞానమునకును అంధకారమునకును అభేదము కల్పింపబడినది అంధకారము యొక్క తాద్రూప్యము అజ్ఞానమునందు రంజింపజేయుట వలనను విజ్ఞానము నకును జ్యోతి నకు అభేదము కల్పింపబడి జ్యోతి యొక్క తాద్రూప్యము విజ్ఞానమునందు రంజన చేయుటనే రూపకాలంకారము

3 ఉత్ప్రేక్షాలంకారము - విషయి (ఉపమానము) కున్న ధర్మము విషయము (ఉపమేయము) నందుండుటచే విషయమును విషయిగా నూహించుట ఉత్ప్రేక్షాలంకార మగును

ఉదా – 'ఆ రాజు స్వర్గమునుండి దిగివచ్చిన ఇంద్రుడో' యునట్లుండెను ఇందు రాజు విషయము ఇంద్రుడు విషయి ఉడుటను బట్టి విషయమును విషయిగా నూహించుటచే ఉత్ప్రేక్షాలంకారము (నిజముగా శంకించెదను తలచెదను ఊహించెదను మొదలగు పదములుపయోగించినచో ఉత్ప్రేక్ష అని చెప్పవలెను

4 అర్థాంతరన్యాసము – సామాన్యము విశేషము చేతను విశేషమును సామాన్యముచేతను సమర్థించుట అర్థాంతరన్యాసాలంకార మగును

ఉదా – హనుమంతుడు సముద్రమును లంఘించెను మహాత్ములకు శక్యముగానిది లేదుగదా మహాత్ములకు శక్యముగానిది సామాన్య విషయము చే హనుమంతుడు సముద్రమును లంఘించెనను విశేష విషయము సమర్థింపబడినది

5 స్వభావోక్తి – జాతి గుణ క్రియాదులందున్న స్వభావమును సహజముగా వర్ణించుటే స్వభావోక్త్యలంకార మగును

ఉదా – తీరంగములై యొక్కచున్న చూపులు గలవియై నిక్కపొడుచుకొన్న చెవులు గలవియై జింకలు చూచుచున్నవి

6 అతిశయోక్తి – ప్రకృతి సిద్ధమైన వస్తువును లోకస్థితి నతిక్రమించి చెప్పిన 'అతిశయోక్తి అలంకారి'మగును

ఉదా - ఉజ్జ్వలనీ సౌధాగ్రములు చంద్రమండలమును తాకు చున్నవి.

7 శ్లేషాలంకారము - నానార్థ సంశ్రయము 'శ్లేషాలంకార మనబడును

ఉదా - రాజు కువలయానందకరుడు - ఇచట రాజు కువలయ శబ్దములకు నానార్థములు గలవు

మహీపతి భూమికి ఆనందకరుడని మొదటి అర్థము చంద్రుడు కలువ కానంద కరుడు వేయొక అర్థము చెప్పవచ్చును కావుననిది శ్లేషాలంకారము

8 క్రమాలంకారము - క్రమము ననుసరించి చెప్పబడిన పద అర్థములకు సమన్వయము చెప్పబడినచో క్రమాలంకార మగును మీనే యథా సంఖ్య అందురు

ఉదా - శ్రీరామా నీవు దుష్ట శిష్టులు శిక్షణ రక్షణములకై యవతరించితివి ఇందు మొదటనున్న దుష్టులను శిక్షణ చేయుట అను రెండవదగు శిష్టులను రక్షణ చేయుట యని అన్వయము యుండును

9 సమాసోక్తి అలంకారము - ప్రస్తుతము చెప్పినవు డప్రస్తుతము స్ఫురించునేని 'సమాసోక్తి' యనబడును

ఉదా - పాలిచీమునిమును చంద్రుడనుకొని చుంబించు చున్నాడు ఇచ్చట చంద్రోదయము ప్రస్తుత విషయము పరస్త్రీని నాయకుడు చుంబించుట యను అప్రస్తుతము స్ఫురించుచున్నది

10 పరికరాలంకారము - విశేషణము సాభిప్రాయమయ్యే నేని పరికరాలంకారమగును

ఉదా - చంద్రుని శిరస్సున ధరించిన శివుము మా శాపమును బోగొట్టును 'చంద్రుని శిరస్సును ధరించిన' అను విశేషణము సాభిప్రాయమైయున్నది

1 అర్థాపత్తి - కైముక్తన్యాయముచే అర్థసంసిద్ధియగుచో అర్థాపత్త్యలంకారమగును

ఉదా - తదిష్టము లేక చొరంగరాదు మారుతముకైన, తత్పురమొరుల్ చొరజాలమి చెప్పనేటికిన్

12 ఉల్లేఖాలంకారము - ఒక వస్తువునే అనేకులనేక విధముల చెప్పినది ఉల్లేఖాలంకార మగును

ఉదా - ధర్మతత్త్వజ్ఞులు ధర్మశాస్త్రంబని యాధ్యాత్మవిదులు వేదాంతమనియు - ఇట్లు మహాభారత పాశ్చాత్యము రెండు విధములుగా నుల్లేఖింపబడినది

13 వ్యతిరేకాలంకారము — ఉపమానోపమేయములు రెండింటిలో దేనికైన నొకదాని శ్రాధిక్యము చెప్పుదు మేని వ్యతిరేకాలంకార మగును

ఉదా - ఆర్యలు కొండలవలె సమున్నతులు కాని స్వభావ ముచే కోమలులు - ఇందు కొండలు ఉపమానము ఆర్యలుపమేయము కొండలకు లేని కోమలత్వము ఆర్యులకు చెప్పబడినది

14 భ్రాంతిమదలంకారము - ఒక వస్తువును భ్రాంతిచేత వేఱొక వస్తువుగా తలంచిన భ్రాంతిమదలంకార మగును

ఉదా - ఆ పుటించిన తుమ్మెద నీముఖమును కమలమనుకొను చున్నది ఇచట తుమ్మెదకు ముఖమునందు కమల భ్రాంతి కలిగినది

15 విరోధాభాసము - విరోధమున నాభాసత్వమున్నయెడల విరోధాభాసాలంకారమగును విరోధమునకు భాసత్వ మనగా విరోధమున్నట్లగపడునేగాని నిజముగా విరో ధము లేకుండుట

ఉదా - రాజా నీవక్షము హారములేకపోయినను హారియై యున్నది హారి యను పదమునకు హారము కలదను నర్థము చెప్పుకొనిన విరోధము గన్పట్టు చున్నది కాని మనోహరమైనదని యర్థము చెప్పుకొనిన విరోధము లేకుండును

16 దృష్టాంతము - వాక్యములకు బింబ ప్రతిబింబ భావ ముండునేని దృష్టాంతాలంకార మగును

ఉదా - ఓరాజా నీవేకీర్తిమంతుడవు చంద్రుడే కాంతి మంతుడు భిన్నధర్మములు బింబ ప్రతిబింబ భావముచే నిర్దేశింపఁబడివి కావున దృష్టాంతాలంకారమగును

17 సందేహాలంకారము - ఒకవస్తువును చూచి అదియా ఇదియా అని సందేహించినయెడల సందేహాలంకార మగును

ఉదా - ఈ వృక్షమునకు వ్రేలాడుచున్నది సర్పమా రజ్జువా బోధపడకున్నది

18 విషమము - అసదృశత్వము కలవానికి సంబంధము వర్ణింపబడినచో విషమాలంకార మగును

ఉదా - దిరిసెన పూవువలె మృదువైన శరీరముగల యీ కోమలి యొక్కడ మదనకృతమైన తాపమొక్కడ

ఛందస్సు

కావ్యములు పద్యకావ్యములు గద్యకావ్యములు చంపూకావ్యములని మూడు విధములు అందు పద్యలక్షణములను గూర్చి తెలుపు శాస్త్రమును ఛందశ్శాస్త్రమందురు గురు లఘువుల కూర్చుచే గణముల కూర్పుతో వృత్తములు మొదలగు పద్యము లేర్పడుచున్నవి ఒక్క మాత్రాకాలమున నచ్చరింపబడునది 'లఘువు' రెండు మాత్రల కాలమున నుచ్చరింపబడునది 'గురువు' గురువునకు 'ల' అనియు లఘువునకు ' అనియు గుర్తులుగలవు. మాత్రయనగా చిటుకవేయునంత కాలము లేక సెకండునందైదవ భాగము గురువునకు 'గ' అనియు లఘువునకు 'ల' అనియు వ్యవహరించుట గలదు

1 గురు లఘు నిర్ణయము - దీర్ఘములైన అచ్చులు వానితో గూడిన హల్లులు గురువులు

ఉదా - ఆ ఈ కా గీ మొ।

2 ఏ ఓలతో గూడిన హల్లులు గురువులు

ఏ కో మొ।

3 విసర్గముతోగాని బిందువుతోగాని పొల్లుతో గూడిన యక్షరములు గురువులగును

ల ల ల ల
దు ఖము కందగడ్డ తీగల్ అతవిన్ మొ।

4 పీకపదము లోని సయుంక్తాక్షరమునకు ముందున్న అక్షర

ల ల
ములు గురువులు కర్త రక్తము మొ

5 ద్విత్వాక్షరమునకు ముందున్న అక్షరములు గురువులు

ల ల
అక్క అమ్మ మొ

పై రీతిగా గురువులుగాని యక్షరములను లఘువు లందురు

ఉదా - కమలము

— రెండక్షరముల గణములు —

ల
1 వగణము లేక లగము ఉదా - రమా

2 హగణము లేక గలము ఉదా - రామ

3 గగము ఉదా రాజా

ముఖ్యగణములు - మూడక్షరముల గణములు (8) ఎనిమిది

	గలవు			ఉదా -
1	ఆదిలఘువు	।ऽ	యగణము	భవానీ
2	మధ్యలఘువు	ऽ।ऽ	రగణము	శ్రీహరీ
3	అంత్యలఘువు	ऽऽ।	తగణము	శ్రీరామ
4	ఆది గురువు	ऽ	భగణము	రాముడు
5	మధ్య గురువు	ऽ	జగణము	కుమారి
6	అంత్యగురువు	।।	నగణము	కరమున్
7	మూడుగురువులు	ऽऽऽ	మగణము	శ్రీకృష్ణా
8	మూడులఘువులు	|||	సగణము	ధనము

నాల్గక్షరముల గణములు - ఇవి మూడు

	నలము		ఉదా - కమలము
2	నగము	।।	ఉదా - కమలమున్
3	నసము	।।	ఉదా - కమలంబు

అష్టగణ చక్రము -

య మా తా రా జ భా న స ల గం



సూచన - దీనియందు 'య' మొదలు మూడు అక్షరములవరకు లెక్కించుకొనుచు గురు లఘువులు గుర్తించుకొని మొదటి యక్షరమునే దాని నామముగ పేరు వ్రాయుచు తెలుసుకొనినచో 8 గణముల పేర్లును ఆ గణముల యందుండు లఘు గురువుల నియమము సుబోధమగును

ఇంద్రగణములు - ఇవి ఆరు 'నం-నగ-సల-భ-ర-త లు అనునవి

	నల		వనమున
2	నగ	ల	కమలజా
3	సల	ల	వనజాక్షి
4	భ	ల	భీముడు
5	ర	ల ల	ఇంపుగన్
6	త	ల ల	రామయ్య

సూర్యగణములు - ఇవి రెండు విధములు

1	నగణము		ఫలక
2	గలము	ల	రామ

యతి - దీనినే విరామము విశ్రాంతి వలి యని పిలుతురు పద్యమున ప్రతి పాదమందలి మొదటి యక్షరము 'యతి' అయా పద్యము నందు నియమించిన స్థానము లందుండు అక్షరములకు మైత్రి కలిగియుండవలెను దీని 'యతి మైత్రి' అందురు

ప్రాస - పద్యమున మొదటి పాదమునందు రెండవ యక్షరము 'ప్రాస' నాలుగు పాదములందును రెండవ యక్షరము హల్లు సమానమై యుండవలెను అట్లుండినచో ప్రాస నియమమున్నదని భావము ప్రాసము లేటగీతి ఆటవెలది సీసము మంజరీద్విపద అనువానియందు లేదు వృత్తములందున కందమునందును ప్రాస నియమము గలదు

పాసయతి - యతిమైత్రికి బదులుగా పద్యపాదమునందలి రెండవ యక్షరమునకును నిర్ణీత స్థానము తరువాత యక్షరమునకును మిత్రత్వము కల్పించిన ప్రాసయతి యందురు యతిమైత్రి అచ్చునకు హల్లునకు వేరు వేరుగా సరిపడవలయును యతి స్థానమున సంయుక్తాక్షరమున్న అం దేయొక్క హల్లుతోనైనను మైత్రి కలిగియుండవలయును

పాసాక్షరము సంయుక్తమైనచో ప్రతిపాదమునందును అదే సంయుక్తాక్షరముండవ యును ప్రాస పూర్వాక్షరము బిందువైయుండిన అన్ని పాదములందును అట్లే యుండవలయును

యతిమైత్రి గల అచ్చులు - హల్లులు -

1 అ ఆ ఐ ఔ య హ

2 ఇ ఈ ఎ ఏ ఋ ౠ

3 ఉ ఊ ఒ ఓ

4 క ఖ ఘ ఘు ఙ

5 చ చ్ఛ ఛ జ జ్ఝ ఝు శ ష స

6 ట ఠ డ ఢ

7 త థ ద ధ

8 ప ఫ బ భ

9 న ణ ఞ

0 వు ఫు బు భు ము

1 ల ళ ఱ (ర)

పద్యభేదములు -

పద్యములు భేదములను బట్టి మువ్విధములు 1 వృత్తములు 2 జాతులు 3 ఉపజాతులు

1 నిసర్గ గుణములతో యతిప్రాసలు కలిగియుండునవి 'వృత్తములు'

ఉదా - ఉత్పలమాల చంపకమాల మాలిని మొ॥

2 జాతులు - చతుర్మాత్రాగణములు కలిగి యతిప్రాసలతో గూడి యుండునవి జాతులు

ఉదా - కందము ద్విపద తరువోజలు—వీనికి యతి ప్రాసలు రెండును యుండును

3 ఉపజాతులు - ఇంద్ర సూర్యగణములు కలిగి యతి మాత్రమండిన వానిని ఉపజాతులందురు

ఉదా - ఆట వెలది సీసము—మొ॥ వీనికి ప్రాస నియమమేమి లేదు

వృత్తములు

1 ఉత్పలమాల - దీని యందు నాలుగు పాదములుండును ప్రతిపాదము నందు వరుసగా 'భ-ర-న-భ-భ-ర-వ' లను గణములుండును పదియవ యక్షరము యతి స్థానము ప్రాస నియమము గలదు

U U U U U U U U U U
ఓ చతు రాస్యవం శకల శోదధి పూర్ణశ శాంకతీ ర్థయా
భ ర న భ భ ర వ

2 చంపకమాల - దీని యందు నాలుగు పాదములుండును ప్రతిపాదమున వరుసగా 'న-జ-భ-జ-జ-జ-ర లను గణములు వచ్చును పదునొకండవ యక్షరము యతి మైత్రి ప్రాస నియమముండును

U U U U U U U U U U U U
కపివ దనండ నైనన నఁగన్గొ నినీవ వమాన దృష్టితో
న జ భ జ జ జ ర

3 శార్దూలము - దీనియందు నాలుగు పాదములుండును ప్రతిపాదమునందును వరుసగా 'మ-స-జ-న-త-త-గ లను గణములు వచ్చును పదమూడవ యక్షరము యతి మిత్రిస్థానము ప్రాసనియమము గలదు

UUU U U U UU UU U
కేదారే శుభజం చితిన్శి రమునన్ గీలించి తిన్హింగు భా
మ న జ న త త గ

4 మత్తేభము - దీనియందు నాలుగు పాదములుండును ప్రతిపాదమునందు వరుసగా 'స-భ-ర-న-మ-య-వ లను గణములు వచ్చును కడునాల్గవ యక్షరము యతిమైతి) ప్రాసనియమము గలదు

ల ల ల ల లల ల ల
రజనీ నాథకు లైకభూ షణుఁడ వై రాజ ర్షివైధా రుణీ
స భ ర న మ య వ

5 మత్తకోకిల - దీనియందు నాలుగు పాదములుండును ప్రతిపాదమునందును వరుసగా 'ర-స-జ-జ-భ-ర' గణములు వచ్చును కడునొకఁడవ యక్షరము యతి మితి)స్థానము ప్రాస నియమము గలదు

6 మహాస్రగ్ధర - దీనియందు నాలుగు పాదములుండును ప్రతిపాదమునందును వరునగా 'స-త-త-న-న-ర-ర-గ' అను గణములు వచ్చును మొదటి యక్షరమునకును తొమ్మిదవ యక్షరమునకును పదునారవ యక్షరమునకును యతి మైత్రి చెల్లును ప్రాస నియమము కలదు

ల ఁల ఁల ల ల ల ఁల ఁల ల
కనియెన్ దుర్వాత దర్వీక రమక రమమ గ్రాహార్తానిద్రున్
స త త న న ర ర గ

7 స్రగ్ధర - దీనియందు నాలుగు పాదములుండును ప్రతి పాదమునందును వరునగా 'మ-ర-భ-స-య-య-య' అను గణములు వచ్చును మొదటి యక్షరమునకు ఎనిమిది వదునైదవ యక్షరములకు యతి మైత్రి చెల్లును ప్రాసనియమము గలదు

లలల లల ల లల లల లల
పొంకంబే పారజం చవ్యజ రచిత మహాభూరుహంబెత్తివ్రేసెన్
మ ర భ న య య య

8 తరలము - దీనియందు నాలుగు పాదములుండును ప్రతి పాదమునందును వరుసగా 'న-భ-ర-న-జ-జ-గ' అను గణములు వచ్చును రండవ యక్షరము యతి మిత్రస్థానము పాసనియమము గలదు

9 మాలినీ - దీనియందు నాలుగు పాదములుండును ప్రతి పాదమునందును వరుసగా 'న-న-మ-య-య' అను గణములు వచ్చును. ఎనిమిదవ యక్షరము యతి మిత్రస్థానము ప్రాసనియమము గలదు

```
                ᴗᴗᴗ     ᴗᴗ     ᴗᴗ
హృదయ కమలు వాసాయి ద్ధమూయా విలాసా
  న      న      మ      య      య
```

10 కవిరాజ విరాజితము - దీనియందు నాలుగు పాదములుండును ప్రతిపాదమునందును వరుసగా 'న-జ-జ-జ జ-జ-జ-వ' అను గణములు వచ్చును పదునాల్గవ యక్షరము యతి మైత్రిచెల్లును పాసనియమముకలదు.

```
  ᴗ   ᴗ   ᴗ   ᴗ   ᴗ   ᴗ   ᴗ
వనమ దియల్ల దెవివ్య ముసీంద్రనివాస ముదార గునంచునెదన్
  న   జ   జ   జ   జ   జ   జ   వ
```

11 మానిని - దీనియందు నాలుగు పాదములుండును ఒక్కొక్క పాదమున వరుసగా మూడు భగణములు ఒక గురువు యుండును పదమూడవ యక్షరము యతి మిత్రస్థానము ప్రాసనియమము కలదు

U U U U U U U U U
చాతక ముల్ రథ చక్రపు టాకుల్ సందుల బర్వీడు చుండుట చే
భ భ భ భ భ భ భ గ

జాతులు

1 కందము - దీనియందు నాలుగు పాదములుండును ఒకటి మూడు పాదములందు మూడు గణములును రెండు నాలుగు పాదములందు అయిదు గణములును వచ్చును ఇందలి గణములన్నియు చతుర్మాత్రా గణములై యుండును అనగా 'భ-జ-స-నల-గగ ములలో నేదేని యొకటియై యుండవలయును చేసినంత్య గణము లందు జగణ ముండకూడదు రెండు నాలుగు పాదము లలో మూడవ గణము తప్పక 'నలము'గాని 'జగణము' గాని యై యుండవలయును మరియు రెండు నాలుగు పాదములు 'గురువు'తో పూర్తిగావలయును యతి

రెండు నాలుగు పాదములందు మూ త్రీము మొదటి యక్షరమునకు నాల్గవ గణము యొక్క మొదటి యక్ష రమునకు యతి చెల్లును ప్రాస నియమము కలదు

గగ న భ

ల ల ల

రక్షిం పుమర క్షింపును

ల ల ల ల ల

రక్షిం పుమయును చునవ్వ రందరు కడకున్

గగ నల బ భ న

2 ద్విపద - దీనియందు రెండుపాదములుండును ప్రతి పాదమునందును వరుసగా మూడు ఇంద్రగణములు తరువాత నొక సూర్యగణము వచ్చును మూడవ గణము మొదటి యక్షరము యతి మిత్రీస్థానము ప్రాస నియమము కలదు పై లక్షణములు కలిగి ప్రాసనియ మము పాద సంఖ్యానియమము లేకుండిన దానిని మంజరీ ద్విపదయందురు

ఉదా - మంజరీ ద్విపద -

ర త భ గల

ల ల ల ల U

శైలచం ద్రుండంత భ్రీతల గూడి

సామాన్య ద్విపద -

	ᴗ	ᴗ ᴗ	ᴗ
సురపతి	తిగితయుంబు	సూర్యుడొ	క్కండు
నల	నల	ర	గల

ᴗ	ᴗ ᴗ	ᴗ
విరమంబు	రెంటిపై	వెలయునొ	క్కటికి
నల	ర	నగ	న

తీనియందు యతిప్రాసలు రెండును గలవు

3 తరువోజ - ప్రతిపాదమునందు వరుసగా మూడింద్ర గణములు ఒ సూర్యగణము మరల మూడింద్ర గణములు ఒక సూర్యగణము వచ్చును ప్రతిపాదము నందు ఒకటి మూడు ఐదు ఏడు గణముల మొదటి యక్షరములు యతిమైత్రి కలిగియుండును ప్రాసనియమ ముండును

ᴗ ᴗ	ᴗ ᴗᴗ	ᴗ ᴗ	ᴗ
ఆయెలుగేప్పడనపనితనూజ	యాలించితల్లడంబడరుచిత్తమున
భ భ	నల గల	త ర	నగ న

[ ]

4 మధ్యాక్కర -ప్రతిపాదమునందును వరుసగా రెండింద్ర గణములు ఒక సూర్యగణము మరల రెండింద్ర గణములు ఒక సూర్యగణము వచ్చును మొదటి గణము మొక్క మొదటి యక్షరమునకును ఐదవ గణాద్యక్షరమునకు యతి చెల్లును ప్రాసనియమము కలదు

ల ల		ల	ల	ల ల	
అంగార	ములుగొను	వేడ్క	బుమ్మ	ళావళీ	లలిత
త	నల	గల	ళ	ర	న

5 ఉత్సాహవృత్తము - ఇందు నాలుగు పాదములలో ప్రతి పాదమునందు వరుసగా యేడు సూర్యగణములు అటుపై నొక గురువు యుండును ఐదవ గణము మొదటి యక్షరము యతి మిత్రస్థానము ప్రాస నియమము కలదు

	ల		ల		ల
విన	రాము	డనగ	నొకడు	వివుల	వర్ష	హృదయ	ము
న	గల	న	న	న	గల	న	గ

ఉ ప జా తు లు

వీనియందు ఇంద్ర సూర్యగణములు కలిగి యతి మాత్ర ముండును పాదము నియమముండదు

1 ఆటవెలది - దీనియందు నాలుగు పాదము లుండును. ఒకటి మూడు పాదములందు వరుసగా మూడు సూర్య గణములు రెండింద్ర గణములు రెండు నాలుగు పాదములందు వరుసగా ఐదు సూర్యగణములు వచ్చును యతి ప్రతి పాదమునందును న్మొద గణము మొదటి యక్షరముతో చెల్లును

ల ల ల ల ల ల
1 కొట్టి విక్ర మంబు గొ న్నే యిట్లుబ
గల గల గల ర ర

ల ల ల
2 న్నములు వడిన ధర్మ నంద నుండు
న భ గల గల గల

2. తేటగీతి :- దీనియందు నాలుగు పాదములుండును. ప్రతి పాదమునందు వరుసగా ఒక సూర్యగణము, రెండింద్ర గణములు మరల రెండు సూర్యగణములు వచ్చును. నాల్గవ గణము మొదటి యక్షరము యతి మిత్రస్థానము పాసిన నియమము లేదు.

।।।	ऽ।।	ऽऽ।	ऽ।	ऽ।
ఎటుక	చాలని	వాడంద	మేద	ధీచి
న	భ	త	గల	గల

3. సీసము :- దీనియందు నాలుగు పెద్ద పాదములుండును. ప్రతి పెద్ద పాదమునందును వరుసగా ఆరింద్ర గణములు, రెండు సూర్యగణములుండును. ఆ తదుపరి ఒక తేటగీతముగాని, ఆట వెలదిగాని చేర్చవలయును. ఒకటవ గణము మొదటి యక్షరమునకును, మూడవ గణాద్యక్షరమునకును, ఆ విధముగనే ఐదవ గణము మొదటి యక్షరమునకు ఏడవ గణాద్యక్షరమునకు యతిమైత్రి యుండవలయును. ప్రాసనియమము లేదు.

యతి సౌకర్యము కొఱకు ఐదవ గణమునుండి పెద్ద పాదమును విభజించి వ్రాయవచ్చును

ల	ల ల	ల	ల ల
నాగలి	రోకల	న్నకునిచ్చి	కంఖాడి
భ	ర	నల	త

ల ల	ల	ల	ల
పంచాయు	ధములీవు	పట్టి	నాపు
త	నల	గల	గల

వృత్తముల మార్పు —

1 ఉత్పలమాలయందలి మొదటి గురువును రెండు లఘువులుగా మార్చిన చంపకమాలగా మారును లేక చంపకమాలయందలి మొదటి రెండు లఘువులను ఒక గురువుగా మార్చిన ఉత్పలమాల యగును

2 శార్దూలమున దలి మొదటి గురువును రెండు లఘువులుగ మార్చిన యెడల నది మత్తేభ మగును లేక మత్తేభ మందలి మొదటి రెండు లఘువు లొక గురువుగ మార్చిన నది శార్దూల మగును

౫. నగ్నాక్షరలోని మొదటి గురువును రెండు లఘువులుగ మార్చిన యెడల మహానగ్నాక్షర యగును అటులనే మహానగ్నాక్షర యందలి మొదటి రెండు లఘువుల నొక గురువుగ మార్చిన నగ్నాక్షర యగును

౬ మత్తకోకిల యందలి మొదటి గురువును రెండు లఘువులుగ మార్చిన తరల వృత్తమగును ఆ విధముగనే తరల మందలి రెండు లఘువులనొక్క గురువుగ మార్చిన నది మత్తకోకిల యగును

౭ రెండు ద్విపదపాదముల నొక్కపాదముగా చేర్చి ఒకటి, మూడు ఐదు ఏడు గణాద్యక్షరములకు యతి కల్పించిన అది 'తరువోజ'గా మారును మరియు తరువోజ యొక్క పాదమును రెండు సమాన భాగములుగ జేసిన ద్విపదయొక్క రెండు పాదము లేర్పడును

దోషప్రకరణము

l యకారము వు వూ వా వో ణ శలు తెలుగు పదముల మొదట నుండరాదు

ఒప్పు	తప్పు
అంత	యంత
ఇక్కడ	యిక్కడ
ఉప్పు	పుప్పు
ఊరు	పూరు
ఒకటి	వొకటి
ఓర	వోర
నావ	ణావ
లావు	శావు

2 శ ష స లను తాము మాఱు చేయుట

ఒప్పు	తప్పు
శిరస్సు	సిరస్సు
ఇష్టము	ఇష్టము
సీత	శీత
నివసించు	నివశించు
అవశ్యము	అవస్యము

3 ద్రుత ప్రకృతికమునొంద యడాగమ దోషము

ఒప్పు	తప్పు
చూచెనతడు	చూచెయతడు
అక్కడ నుండెను	అక్కడ యుండెను
నావలె నేగెను	నావలె యేగెను

4 కళలనొంద నకారాగమ దోషములు

ఒప్పు	తప్పు
వీలయన	వీలనన
లేకయే	లేనే
చావకయుండెను	చావకనుండెను

5 వట్టువసుడి దోషములు

ఒప్పు	తప్పు
కృప	క్రుప
కృష్ణుడు	క్రుష్ణుడు
దృఢము	దృఢము
సంస్కృతము	సంస్కృతము
క్రూరము	కౄరము

6 ధాతువులలోని యకారములకు సవర్ణము వాయుట

ఒప్పు	తప్పు
చేయుట	చేసుట
కోయుట	కోసుట
వాయుట	వాసుట

7 దుష్టసమ్యోగము

ఒప్పు	తప్పు
శరచ్చంద్రిక	శరశ్చంద్రిక
వృక్షచ్ఛాయ	వృక్షఛాయ

8 ప్రథమావిభక్తి ఉచ్చారణము బిందుపూర్వకముగా వ్రాయుట

ఒప్పు	తప్పు
కలము	కలం
ఫలము	ఫలం
పాలము	పాలం
గట్టము	గుట్టం
ధనము	ధనం

9 ఒత్తును కాటు మాటు చేయుట

ఒప్పు	తప్పు
బాధ	భాద
దారము	ధారము
భేదము	బేధము
కష్టము	కష్మము

10 క్త్వార్థకారసంధి దోషములు

ఒప్పు	తప్పు
వచ్చి యిచ్చెను	వచ్చిచ్చెను
చేసియడుగు	చేసడుగు
ఎఱింగి యెఱింగి	ఎఱిగెఱింగి

11 ఆత్మనేవద 'కొను' నకు కకారాదేశము

ఒప్పు	తప్పు
పెట్టుకొని	పెట్టక
తీసుకొని	తీసుక
చేసుకొని	చేసుక
మోసికొని	మోసుక

12. ప్రార్థనార్థకములను వ్యతిరేకార్థములుగా వాడుట

ఒప్పు	తప్పు
చేయుమనియెు	చేయుమనియెు
చావుమనియె	చావమనియె
తీయుమనియె	తీయుమనియె

13 ఉకారముపై యడాగమము

ఒప్పు	తప్పు
వాడేగెను	వాడుయేగెను
వాడువెళ్ళెను	వాడెళ్ళెను
అతడిచ్చెను	అతడు యిచ్చెను

14 పునరుక్తి దోషములు

అగ్నినిప్పు హిమాచల పర్వతము

15 కొలవిభక్తికములను పాటింపకుండుట

ఒప్పు	తప్పు
నేత్రాల	నేయిల
గోతిలో	గోయిలో
పటికి	పటునకు
కాళ్ళని	కాళ్ళను

16 వాక్యరచనలో వచన దోషములు

ఒప్పు - సీతారామలక్ష్మణు లడవులకేగిరి

తప్పు - సీతారామలక్ష్మణు లడవు కేగను

17 విశేషణ విశేష్యములను భిన్న విభక్తులలో ప్రాయుట

ఒప్పు - భగవంతుని శ్రీరాముని బూజించిరి

తప్పు - భగవంతుడు శ్రీరాముని బూజించిరి

గమనిక - విశేషణంబుల షష్ఠికి మాత్రము పరిణమ ప్రాయవచ్చును

ఉదా - సుగుణాభిరాముడు రామునకు జోహారు

18 కర్మధారయమునందు మహచ్ఛబ్ద హకారమునకు బదులుగా అకారము వచ్చి 'మఱు' యగును ఇతర స్థలములందు మార్పులేదు

ఒప్పు	తప్పు
మహారాజు	మహరాజు
మహాభాగ్యము	మహదాభాగ్యము
మహానవమి	మహర్నవమి

19 కేవల సంస్కృత శబ్దములను తెనుగు లేక తత్సమశబ్దము లతో సమసింపజేయుట

ఒప్పు	తప్పు
పంచవర్ణములు	ప చరంగులు
అనేక పర్యాయములు	అనేకసారులు
పెద్ద యలవాటు	దురలవాటు

20 ధాతురూపముల యిత్వముల కత్వము అత్వమున కిత్వమును వ్రాయుట

ఒప్పు	తప్పు
పిలిచెను	పిలచెను
అడిగి	అడగి
దొరకినది	దొరికినది
తెలిసి	తెలసి

21 యువర్ణాంత ధాతువులకు ఇకార ఎకారములు పరమగు నపుడు నకారము వచ్చును

ఒప్పు	తప్పు
తీసికొని	తీనుకొని
మూసికొని	మూసుకొని
వ్రాసికొని	వ్రాసుకొని
కోసికొని	కోసుకొని

22 వాడుకలోన సాధురూపము నొందిన పదములను గుర్తించి వ్రాయకుండుట

ఒప్పు	తప్పు
మట్టమధ్యాహ్నము	మిట్టమధ్యాహ్నము
బబ్బట్లు	బొబ్బట్లు
వులిహోర	వ్రిహోర
కురియించు	కురిపించు

23 కొన్ని శబ్దముల మీది యచ్చులను లోపింపజేసి మీది హల్లుతో గూర్చుట

ఒప్పు	తప్పు
అందులకు	అందుక్‌
గనుక	గవ్‌క్‌
తీసికొని	తీస్కొ‌ని
మన	మ్మ

24. స్ఫుటమైన యుచ్చారణ లేక ఒత్తులు తాటుమాటు చేయుట

ఒప్పు	తప్పు
కష్టము	కచ్చము
గార్ద్ధభము	గార్ధబము
పాఠశాల	పాటసాల
సౌఖ్యము	సౌక్యము

25. అకార ఏకారములను తాటుమాటు చేసి పదములు వాడుట

ఒప్పు	తప్పు
చరిత్ర	చెరిత్ర
వంతువు	వెంతువు
కొంచెము	కొంచము
చెమట	చమట
చంచలము	చెంచెలము

26. కొన్ని శబ్ద దోషములు

ఒక్క	లెక్క
ఇంకన్	ఇంకా
బాగనన్	బాగా
చాలన్	చాలా
కూడన్	కూడా
లేకుండన్	లేకుండా

27. లఘువొక ద్వ్యర్థమును వాక్యట

ఒక్క	లెక్క
గుట్టము	గుర్తము
కట్ట	కర్ర
వెట్టి	వెర్రి
మట్టి	మర్రి

28 సర్వనామములలో దుష్టప్రయోగములు

ఒప్పు	తప్పు
అతడు	అతను
వానిని	వాటిని
సొంతము	స్వంతము
తోడివాడు	తోటివాడు

29 సంశ్లిష్ట శబ్దములు తెనుగులో తప్పుగా వ్రాయుట

ఒప్పు	తప్పు
అగ్ని	అగ్న
అధిక్యము	అధిక్యత
లక్షణము	లక్షణము
దారిద్ర్యము	దరిద్రము
మధ్యాహ్నము	మధ్యాన్నము
దార్ఢ్యము	దారుఢ్యము

తప్పు	ఒప్పు
మాహాత్మ్యము	మహత్యము
శాశ్వతము	శాశ్వితము
శుశ్రూష	శిశ్రూష

80 ఖ ధ వర్ణములు లేకుండను గుర్తింప కుండుట.

ఒప్పు	తప్పు
అతిథి	అతిధి
పరిథము	పరిధము
గ్రింథము	గ్రింధము
పృథివి	పృధివి
రథము	రధము
ధనము	థనము

ప్రకృతి వికృతులు

తత్సమ పదములను ప్రకృతులనియు తద్భవ పదము అను వికృతులనియు అందురు

ప్రకృతి	వికృతి
అక్షరము	అక్కరము
అంబరము	అంబరు
అటవి	అడవి
అంబ	అమ్మ
అర్పణము	అప్పనము
అప్సరస	అచ్చర
అపూర్వము	అబ్బురము

వక్కృతి	విక్కృతి
ఆశ్చర్యము	అక్కజము
ఆజ్ఞ	ఆన
ఆర్య	అయ్య
ఆశ	ఆస
ఆజ్ఞాపకము	ఓగిరము
ఆచ్ఛిక	ఆచ్చికము
ఆశ్రయ	ఆసరా
ఇచ్ఛ	ఇచ్చ
ఇలిక	ఎలుక
ఈర్ష్య	ఈసు
ఈషత్	ఇంచుక
ఉత్తరీయము	ఉత్తరిగము
ఉపాధ్యాయుడు	ఒజ్జ
ఉత్తర	ఉత్తరువు
ఉత్పత్తి	ఉగ్గతిల్లు

67 016

ప్రకృతి	వికృతి
ఉదయ	ఒదవు
ఉదర	దురము
ఉదార	ఉద్దరువు
ఉపవాస	ఉపాసము
ఊర్ధ్వశ్వాస	ఉబ్బసము
ఊర్మి	ఉమ్మి
ఋషి	రుసి
ఏక	ఒక
ఓధ్యాణ	ఒడ్డాణము
కథ	కత
కదూ్వరము	కవ్వరము
కవిత	కైత
కార్యము	కర్జము
కంత	గొంతు
కావ్యము	కబ్బము

ప్రకృతి	వికృతి
కీటి	క్రీడి
కించిత్తు	కొంచెము
కీలా	కీలు
కీర్తి	కీరితి
కులము	కొలము
కుక్కుట	కోడి
కుమారి	కుమార్తె
కుడ్య	గోడ
కూశ్మాండ	గుమ్మడి
కూర్చాసము	కుబుసము
కృత్తికా	కత్తెర
కృష్ణుడు	కన్నడు
క్రోశ	కోసు
కోమలా	కోమలి
క్రొంచ	కొంచ

ప్రకృతి	వికృతి
క్షేమ	సేమము
ఖండ	కండ
ఖలీనము	కళ్ళెము
గంధము	గందము
గర్వ	కడువు
గాఢము	గాటము
గుణము	గొనము
గూఢ	గుట్టు
గృహ	గీము
గోపాల	గొల్ల
గౌరవము	గారాము
గౌరీ	గారు
ఘంటా	గంట
ఘటన	కడవ
ఘటీ	గడియ

వికృతి	వికృతి
చంచుర్యము	చంచురుము
చరిత్ర	చరితము
ఛందము	చందము
జడా	జడ
జ్యేష్ఠా	జెట్ట
జ్యోతి	జోతి
టంకశాలా	టంకసాల
డోలా	డోలిక డోలు
ఢక్కా	డక్కా
తపస్వి	తపసి
తామరసము	తామర
తిలిత్రిణి	చింత
తిథి	తేది
తుండ	తొండము
తుషారము	తుంపర తుపర
తృటి	చిటిక

ప్రకృతి	వికృతి
త్యాగము	చాగము
త్రిలింగ	తెలుగు
దక్షిణము	దక్కి-ణము
దర్శనము	దరిసెనము
దిశా	దెస
దీపము	దివ్వె
దేవాలయము	దేవళము
ద్రైవము	దయ్యము
దోషము	దోసము
ధాత్యము	ధూదము
నాగబలి	నాగవల్లి
నిటలము	నుదురు
నిద్రా	నిదుర
నియమము	నేమము
నిమిషము	నిమిసము
నౌక	నావ
పక్షి	పక్కి-

ప్రకృతి	వికృతి
పద్యము	పద్దెము
పీఠము	పీట
పిష్టము	పిండి
పుణ్యము	పున్నెము
పుస్తకము	పొత్తము
పూర్ణిమా	పున్నమ
పుష్పము	పూవు
ప్రవాళము	పగడము
పృథ్వి	ప్రగ్గడ
పృథివీ	పుడమి
ప్రయాణము	పయనము
బంధము	బందము
బంధువు	బందుగు
భక్తి	బత్తి
భటుడు	బంటు
భాష	భాస
బ్రాహ్మణుడు	బాపడు

ప్రకృతి	వికృతి
తీరువు	పీఠిక
భూతి	బూది
బ్రహ్మ	బమ్మ
మంటపము	మండపము
మతి	మది
మనుష్యుడు	మనిసి
మర్యాద	మరియాద
మాత్రికము	ముత్యము
ముఖము	మొగము
ముహూర్తము	మూర్తము
మూక	మూగ
మృగము	మొకము
మృత్యువు	మిత్తి
మేఘము	మొగులు
యముడు	జముడు
యంత్రము	జంత్రము
యక్షులు	జక్కులు

వికృతి	వికృతి
యజ్ఞము	జన్నము
యత్నము	జతనము
యమునా	జమున
యాత్ర	జాతర
యామము	జాము
యువతి	ఉవిద
యోగి	జోగి
యౌవనము	జవ్వనము
రథము	అరదము
రాక్షసుడు	రక్కసుడు
రాజహంస	రాయంచ
రాజ్ఞి	రాణి
రాత్రి	రేతిరి
రాశి	రాసి
రేఖ	రేక
రోషము	రోసము
లక్షణము	లచ్చనము

వ్యావహారిక	వికృతి
లక్ష్మి	లచ్చి లచ్చుమి
లాక్ష	లత్తుక
లక్ష్మా	లక్క
వనిత	వెలది
వాద్యము	వాయిదము
వర్ణము	వన్నె
వస్త్రము	వసనము
విజ్ఞాపన	విన్నపము
విద్య	విద్దె
వినాయకుడు	వెనుకయ్య
విరాగి	బైరాగి
విష్ణువు	వెన్నుడు
వ్యర్థము	వమ్ము
వృద్ధులు	పెద్దలు
శంకా	జంకు
శక్తి	నత్తి
శమీ	జమ్మి

ప్రకృతి	వికృతి
శయ్యా	సెజ్జ
శర్కరా	చక్కెర
శలాక	సలాక
శుచి	చిచ్చు
శిఖా	సిగ
శిరీష	దిరిసెన
శుల్కము	సుంకము
శృంగారము	సింగారము
సముద్రము	సంద్రము
సంతోషము	సంతసము
సంజ్ఞ	సైగ
సంధ్య	సంజ
సంభ్రమము	సంబరము
స్తంభము	కంబము
సన్యాసి	సన్నాసి
సహవాసము	సావాసము
సహాయము	సాయము
సింహము	సింగము

ప్రకృతి	వికృతి
సురా	సారా
సురంగము	సొరంగము
సుద్ధి	సుద్ది
సూచి	సూది
స్థలము	తలము
స్థానము	ఠానము
స్థిరము	తిరము
స్వామి	స్వామి
హంస	అంచ
హృత్	ఎద
హృదయము	ఎడద
హేయము	ఏవము

6706